KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక



జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 358 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 03 - జున్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba

## రాజీనామా చేస్తా..

# జగన్‌కి లోకేష్ ఓపెన్ ఛాలెంజ్,

**బురదజల్లి ప్యాలస్ లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండి..**

- వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్, ఫన్నీ.. ఫన్నీ సెటైర్లు విసిరారు నారా లోకేష్.
- ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారంటూ జగన్ చేసిన ఆరోపణలపై విరుచుకుపడ్డారు లోకేష్.
- బురద జల్లి ప్యాలస్‌లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ చేశారు.
- 'వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను.



అమరావతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్, ఫన్నీ.. ఫన్నీ సెటైర్లు విసిరారు ఏపీ మంత్రి నారా లోకేష్. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ జగన్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు లోకేష్. బురద జల్లి ప్యాలస్‌లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ చేశారు. ఈ మేరకు నారా లోకేష్ తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్' లో.. ' ఫేక్.. ఫ్యాక్ట్' అంటూ జగన్ ఫొటోతో కూడిన ఒక పోస్ట్ చేశారు. ఆ పోస్ట్ లో లోకేష్ ఏం చెప్పారంటే.. 'వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డి గారికి కొత్తేమీ కాదు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో మిగతా..2లో

## ముంబై - నవీ ముంబై మధ్య

## వాటర్ టాక్సీ సేవలు



2

**గేట్‌వే ఆఫ్ ఇండియా నుంచి నవీ ముంబై విమానాశ్రయానికి అనుసంధానం**

**ప్రయాణ సమయం సుమారు 40 నిమిషాలకు తగ్గింపు**

**ఎలక్ట్రిక్ బోట్ల వినియోగంతో పర్యావరణ హితం ముంబైలో ట్రాఫిక్ రద్దీ తగ్గించడమే ప్రధాన లక్ష్యం**

ముంబై నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని ఆదా చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. గేట్‌వే ఆఫ్ ఇండియా వద్ద ఉన్న రేడియో జెట్టీ నుంచి నవీ ముంబై విమానాశ్రయానికి వాటర్ టాక్సీ సేవలను ప్రారంభించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని రాష్ట్ర ఓడరేవులు, మత్స్యశాఖ మంత్రి నితేష్ రాణే తన శాఖ అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల జెట్టీల నిర్మాణానికి కూడా సిద్ధంగా ఉండాలని

## షాంగ్రి-లా సదస్సులో...

# పాక్‌కు భారత్ ఘాటు హెచ్చరిక!


- షాంగ్రి-లా భద్రతా సదస్సులో భారత్, పాక్ సైనికాధికారుల మధ్య తీవ్ర వాగ్వాదం
- సరిహద్దు ఉగ్రవాదంపై సహనం నశించిందన్న భారత సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్
- 'ఆపరేషన్ సిందూర్' ద్వారా కొత్త రెడ్ లైన్ గీశామని స్పష్టం చేసిన భారత్
- కశ్మీర్‌పై చర్చలకు పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ మీర్జా పిలుపు



ఆసియాలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన భద్రతా వేదిక షాంగ్రి-లా సదస్సులో భారత్, పాకిస్థాన్ సైనికాధికారుల మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం చోటుచేసుకుంది. ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. సరిహద్దు దాటి సాగిస్తున్న ఉగ్రవాదం విషయంలో తమ సహనానికి హద్దు ఉందని భారత చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ పాకిస్థాన్‌కు స్పష్టమైన, కఠినమైన సందేశం పంపినట్లు ఉన్నత స్థాయి వర్గాలు వెల్లడించాయి. ప్రాంతీయ భద్రతాపరమైన సవాళ్లపై జరిగిన ఓ రహస్య సమావేశంలో జనరల్ చౌహాన్ మాట్లాడుతూ, ఇటీవల ఉగ్ర స్థావరాలపై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రస్తావించారు. "ఈ ఆపరేషన్, ఉగ్రవాదంపై భారతదేశ వైఖరిలో వచ్చిన నిర్ణయాత్మక మార్పును ప్రతిబింబిస్తుంది. మేము ఒక కొత్త రెడ్ లైన్ గీశాం. ఉగ్రవాదం ముందు వ్యూహాత్మక సంయమనం పాటించే శకం ముగిసింది" అని జనరల్ చౌహాన్ అన్నట్లు సమాచారం. మిగతా..2లో

## పోలవరం-బనకచర్లపై కేంద్రానికి ప్రతిపాదనలు

**ప్రాజెక్టు ప్రయోజనాలపై ప్రజెంటేషన్**



2

- పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రం ముందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు
- 2 గంటల పాటు ప్రాజెక్టుపై గురించి వివరించిన అధికారులు
- ఈ ప్రాజెక్టుతో రైతులు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర ఆర్థిక, నీటిపారుదల శాఖ అధికారులు కేంద్రానికి వివరించారు.

## ఈ నెల 5న కోటి మొక్కలు నాటే

# కార్యక్రమం: సీఎం చంద్రబాబు

- కోటి మొక్కల కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలి
- బస్టాండ్లు, రోడ్ల పక్కన ట్రీ గార్డులతో మొక్కలు నాటాలి
- కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు ఆక్రమణలను తొలగించాలన్నారు.
- పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష



మిగతాది 2లో



అమరావతి : పర్యావరణపరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాలని తెలిపారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కొల్లేరు పరిధిలో ఉన్న మూడు లక్షల మంది ప్రజలు కాంటూరు పరిధి అంశంతో చాలా కాలంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు.

## వేల ఎకరాలు ఇచ్చేందుకు

# అంగీకరించిన రైతులు

- అమరావతిలో 48వ సీఆర్‌డీఏ సమావేశం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది.
- 24 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు అంగీకారం తెలిపారని ఆయన వివరించారు.
- భూ సమీకరణ నిబంధనల పరిధి పెంచేందుకు సీఆర్డీఏ నిర్ణయం తీసుకుందని
- జగన్ అసెంబ్లీలో తొలుత 30 వేల ఎకరాలు కావాలని..



2

## బీసీ కులగణన దేశానికి

# ఆదర్శంగా నిలిచింది

రైతులకు తమ ప్రభుత్వంలో పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు.

నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు.



2

## ఆ రెండు దోపిడీ, అవినీతి కుటుంబ పార్టీలు'..

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



2

హైదరాబాద్ : మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన తెలంగాణ ప్రస్తుతం రూ. 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని, గత బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ పాలనతోనే జరిగిందని

- కేసీఆర్ హామీ ఇచ్చిన బంగారు తెలంగాణ సాధించలేదని, ఆయన కుటుంబం మాత్రం బంగారమైందని ఎద్దేవా
- స్వరాష్ట్రం కోసం 1200 మందికిపైగా యువతులు, విద్యార్థులు ప్రాణత్యాగాలు చేశారని,
- రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కుటుంబం మాత్రమే లాభపడిందని,

## ఎన్నారైలను చూసి తెలంగాణ

# తల్లి గర్విస్తుంది

- అమెరికాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తున్నదని
- అభివృద్ధి, ఆత్మ గౌరవం, తెలంగాణ అస్తిత్వ లక్ష్యాల సాధన కోసం
- వేలాదిగా తరలివచ్చిన ఎన్నారైలు, వాళ్ల ఉత్సాహాన్ని చూస్తుంటే హైదరాబాద్‌లో ఉన్నట్టే అనిపిస్తుందని
- దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్ముడి స్ఫూర్తితో.. బోధించు సమీకరించు పోరాడు



2లో..

అమెరికాలోని డాలస్ నగరంలోని డాక్టర్ పెప్పర్ ఎరీనాలో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు, బీఆర్ఎస్ రజతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్నారైలు పెద్దసంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల నాడు తెలంగాణ గడ్డమీద ఎలాంటి ఉత్సాహం కనిపించిందో ఇవాళ డాలస్‌లో కూడా అదే జోష్ కనిపిస్తుందని అన్నారు. ఇవాళ జరుగుతున్నది ఒక వేడుక మాత్రమే కాదు.. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సర్వస్వాన్ని ధారపోసిన ప్రతి ఒక్కరి గురించి మాట్లాడుకునే సందర్భం ఇది అని అన్నారు. ' అభివృద్ధి, ఆత్మ గౌరవం, తెలంగాణ అస్తిత్వ లక్ష్యాల సాధన కోసం 20 సంవత్సరాల క్రితం ఒక స్వప్నం చిగురించింది. తెలంగాణ ప్రజల పోరాటాలతోనే చరిత్ర సృష్టించబడింది. తెలుగువారికి రెండు రాష్ట్రాలు కాదు, మూడు రాష్ట్రాలు ఉన్నాయని టెక్సాస్ ను చూస్తే అనిపిస్తోంది.' అని కేటీఆర్

## సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి

## హరీశ్‌రావు సవాలు



2

- రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం
- రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు.
- రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు.

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను

## ఈ నెల 5న కోటి మొక్కలు

# నాటే కార్యక్రమం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా సరస్సులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్ ట్రీట్?మెంట్ జరగాలని అన్నారు. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలన్నారు. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయని తెలిపారు. కాంటూరు సమస్య ఉన్నందు ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలని తెలిపారు పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలన్నారు. రాష్ట్రంలో గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ అయ్యిందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని వెల్లడించారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములు కావాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ గార్డులతో ప్లాంటేషన్ చేయాలని తెలిపారు.

# పోలవరం-బనకచర్లపై కేంద్రానికి ప్రతిపాదనలు

అమరావతి : పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం ముందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు తీసుకెళ్లింది. పోలవరం నుంచి బనకచర్లకు నీటి తరలింపు ప్రాజెక్టుపై కేంద్ర ఆర్థిక శాఖకు రాష్ట్ర అధికారులు సుమారు 2 గంటలపాటు వివరించారు. రూ.81,000 కోట్లతో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుతో రైతులు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర ఆర్థిక, నీటిపారుదల శాఖ అధికారులు కేంద్రానికి వివరించారు. పూర్తి వివరాలు ఇవ్వాలన్న కేంద్రం : గత నెలలో జరిగిన భేటీల్లో ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్?కి సీఎం చంద్రబాబు వివరించారు. సీఎం ప్రతిపాదనలపై పూర్తి వివరాలు ఇవ్వాలని గతంలో కేంద్ర ఆర్థిక శాఖ కోరింది. ఈ క్రమంలో ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్ సేత్‌కు రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. స్వీయ ఆర్థిక ప్రాజెక్టుగా: ఈ ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర వివరాలను కేంద్ర ఆర్థిక శాఖకు అందించారు. ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణ, ప్రజలకు వచ్చే లాభనష్టాలను వివరించారు. భవిష్యత్తులో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు స్వీయ ఆర్థిక ప్రాజెక్టుగా ఉంటుందని చెప్పారు. తెలంగాణ లేవనెత్తనున్న అభ్యంతరాలపై కూడా ప్రజెంటేషన్‌లో సమాధానం ఇచ్చారు.

# సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు

మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ ఛైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.

## షాంగ్రి-లా సదస్సులో...

# పాక్‌కు భారత్ ఘాటు హెచ్చరిక!

పాకిస్థాన్ పేరును ఆయన నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆ దేశం దశాబ్దాలుగా ఉగ్రవాద శక్తులకు అందిస్తున్న మద్దతుపైనే ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని స్పష్టమైంది. "రెండు దశాబ్దాలకు పైగా మేము ఈ ముసుగు యుద్ధాన్ని భరించాం. అమాయక పౌరులు, మన సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారు. మన ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోంది. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక తాత్కాలిక ప్రతిస్పందన కాదు, అదొక వ్యూహాత్మక సంకేతం" అని చౌహాన్ పేర్కొన్నారు.

### పాకిస్థాన్ పాత వాదన

ఇదే సమయంలో, పాకిస్థాన్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ జనరల్ సాహిర్ షంషాద్ మీర్జా మరో సెషన్‌లో మాట్లాడుతూ, కశ్మీర్ సమస్యపై 'సంఘర్షణ పరిష్కారం' కోసం పిలుపునిచ్చారు. చర్చలు లేకపోవడం వలన నియంత్రించలేని సంఘర్షణకు దారితీస్తుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానాలు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కశ్మీర్ సమస్యను పరిష్కరించాలన్న పాకిస్థాన్ పాత వాదనను ఆయన పునరుద్ఘాటించారు. అయితే, జనరల్ మీర్జా వ్యాఖ్యలను భారత రక్షణ అధికారులు "ఊహించిన విధంగా సమస్యను దారి మళ్లించే ప్రయత్నం"గా కొట్టిపారేశారు. ఇస్లామాబాద్ ఇప్పటికీ ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పిస్తోందని వారు ఆరోపించారు. "పాకిస్థాన్ శాంతి గురించి ఉపన్యాసాలు ఇస్తూ, పహల్గామ్ వంటి సామూహిక హత్యలకు పాల్పడేవారికి ఆశ్రయం కల్పిస్తోంది" అని భారత ప్రతినిధి బృందంలోని ఒక అధికారి వ్యాఖ్యానించారు. భారత్ చేపట్టిన చర్యలు "పరిమితమైనవి, చట్టబద్ధమైనవి, లక్షితమైనవి" అని, దీర్ఘకాలికంగా ఉగ్రవాదాన్ని నిరోధించడమే తమ లక్ష్యమని జనరల్ చౌహాన్ నొక్కి చెప్పారు. "ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ సరైన గుణపాఠం నేర్చుకోకపోతే, తదుపరి పరిణామాలు మరింత తీవ్రంగా ఉండవచ్చు" అని ఆయన హెచ్చరించినట్లు తెలుస్తోంది.

## రాజీనామా చేస్తా.. జగన్‌కి లోకేష్

# ఓపెన్ ఛాలెంజ్, ఫన్నీ.. ఫన్నీ కౌంటర్స్

ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటి పార్క్ హిల్ - 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. బురదజల్లి ప్యాలస్ లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండి. ఛాలెంజ్‌కు సిద్ధమా జగన్ రెడ్డి గారు?' అంటూ సవాల్ చేశారు నారా లోకేష్. ఇంకా, నారా లోకేష్ తన పోస్ట్‌లో ఏమన్నారంటే.. 'మీ ఐదేళ్ల విధ్వంస పాలనలో ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం. పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబడుతున్నాం. కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం చూసి మీరు తట్టుకోలేకపోతున్నారు. ఈనో వాడండి కాస్త రిలీఫ్ వస్తుంది.' అంటూ సెటైరికల్ చురకలంటించారు నారా లోకేష్. మరి ఈ సవాల్‌ను వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటారో.. లేదో చూడాలి.

# వేల ఎకరాలు ఇచ్చేందుకు అంగీకరించిన రైతులు



అమరావతి, జూన్ 02: రాజధాని అమరావతిలో ఎయిర్‌పోర్ట్ సహా స్మార్ట్ ఇండస్ట్రీస్, అంతర్జాతీయ క్రీడా నగరం కోసం 34 వేల ఎకరాల భూ సమీకరణ సరిపోదని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. ప్రజాభిప్రాయంతోనే భూ సమీకరణ నిర్ణయం తీసుకోవాల నుకున్నామని పేర్కొన్నారు. పెదకూరపాడు పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ జరిపామన్నారు. 24 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు అంగీకారం తెలిపారని ఆయన వివరించారు. ఇప్పటి వరకు భూ సమీకరణ నిబంధనలు 217 చ.కి.మీ వరకే ఉందని చెప్పారు. సోమవారం అమరావతిలో 48వ సీఆర్‌డీఏ సమావేశం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి పి. నారాయణ విలేకర్లతో మాట్లాడుతూ.. భూ సమీకరణ నిబంధనల పరిధి పెంచేందుకు సీఆర్డీఏ నిర్ణయం తీసుకుందని తెలిపారు. కొత్తగా సేకరించే 40 వేల ఎకరాలు అభివృద్ధి చేయాలంటే.. నిధుల సమీకరణకు మరో 2, 3 వేల ఎకరాలు అవసరమవుతుందని చెప్పారు. ఎకనామిక్ యాక్టివిటీ పెరగాలంటే అధిక ల్యాండ్ అవసరమవుతుందన్నారు. జగన్ అసెంబ్లీలో తొలుత 30 వేల ఎకరాలు కావాలని.. ఇటీవల 500 ఎకరాలు చాలని అన్నారని ఈ సందర్భంగా మంత్రి నారాయణ గుర్తు చేశారు. అయితే వైఎస్ జగన్ వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచింది

మొదటి పేజి తరువాయి



సిద్దిపేట: బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇవాళ (జూన్2) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నాం: మంత్రి శ్రీధర్ బాబు

విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇవాళ(జూన్2) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జాతీయ జెండాను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని ప్రకటించారు. తెలంగాణకి వేల కోట్ల పెట్టుబడులు సాధిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్స్‌ను నిర్వహించామని తెలిపారు. భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తెలంగాణలో ఇతర పార్టీలకి మనుగడ లేదని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాను ప్రజలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కవిత చెప్పిందని గుర్తుచేశారు. తమకు బలమైన నాయకత్వం ఉందని స్పష్టం చేశారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తేల్చుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## ఆ రెండు దోపిడీ, అవినీతి కుటుంబ పార్టీలు'..

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

కేంద్ర మంత్రి కిషన్?రెడ్డి విమర్శించారు. రెండు అవినీతి, కుటుంబ పార్టీలు, ప్రజలను మోసం చేసినవే అని ఆరోపించారు. కేసీఆర్ హామీ ఇచ్చిన బంగారు తెలంగాణ సాధించలేదని, ఆయన కుటుంబం మాత్రం బంగారమైందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా నడిపారని మండిపడ్డారు. గతంలో సోనియాగాంధీని తెలంగాణ పాలిట దెయ్యం అన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి రాగానే ఆమెను దేవతగా పొగడటం ద్వంద్వ వైఖరిని చూపిస్తోందన్నారు.

తెలంగాణ నీటిని తీసుకోవడంలేదు.. కేంద్ర ఆర్థిక శాఖకు ప్రజెంటేషన్

తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమం ప్రపంచ చరిత్రలో అహింసాయుతంగా సాగిన ప్రబలమైన పోరాటంగా గుర్తించదగ్గదన్నారు. స్వరాష్ట్రం కోసం 1200 మందికిపైగా యువతులు, విద్యార్థులు ప్రాణత్యాగాలు చేశారని, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఢిల్లీ పార్లమెంట్ వరకు ఆందోళనలు కొనసాగినట్లు గుర్తు చేశారు. అన్ని పార్టీల కన్నా ముందుగా బీజేపీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని, జేఏసీలో చేరిన ఏకైక పార్టీ అని పేర్కొన్నారు.

### ఆగస్టు 15 నాటికి భూసమస్యలు లేకుండా చేస్తాం : మంత్రి పొంగులేటి

గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీజేపీ పోరాడిందని, నీళ్లు, నిధులు, నియామక ాల కోసం దేశ పార్లమెంట్ లో గళమెత్తిందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కుటుంబం మాత్రమే లాభపడిందని, ప్రజలకు మాత్రం ఆశించిన ఫలితాలు లభించలేదన్నారు. వేల కోట్ల రూపాయలు నీటి ప్రాజెక్టుల పేరిట దుర్వినియోగమయ్యాయని మండిపడ్డారు. ఉద్యమ కాలంలో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపై పోలీసుల రబ్బరు బుల్లెట్లు, లాఠీలతో విరుచుకుపడితే దేశ వ్యాప్తంగా బీజేపీ ఎంపీలు తెలంగాణ యువతకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు.

### తప్పు మీరు చేసి రాహుల్ గాంధీని అంటారా?.. జగ్గారెడ్డి ఫైర్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్ల తర్వాత ప్రజలు, మేధావులు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పున:నిర్మించాలంటే బీజేపీనే ప్రత్యామ్నాయమని, ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నీతి, నిజాయితీతో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా, అభివృద్ధి చేస్తాం ఒట్టేసి చెబుతూ తెలంగాణ రాష్ట్రాన్ని నీతి, నిజాయితీతో, అంకితభావంతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబ పాలన, బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల దోపిడీ పాలనకు తెరదించాలని, తెలంగాణలో బీజేపీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు.

# ముంబై - నవీ ముంబై మధ్య వాటర్ ట్యాక్సీ సేవలు

మొదటి పేజి తరువాయి

ఆయన సూచించారు. సోమవారం జరిగిన ఓ సమావేశంలో మంత్రి రాణే మాట్లాడుతూ, వాటర్ టాక్సీలను ప్రారంభించేందుకు అవసరమైన టెర్మినల్ నిర్మాణాన్ని దశలవారీగా చేపట్టాలని అన్నారు. దీనికి కావలసిన అనుమతుల కోసం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ప్రతిపాదనలు సమర్పించాలని కోరారు. సరకు రవాణా కోసం కూడా జెట్టీల ఏర్పాటుకు స్థలాలను ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. "ముంబైలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు జల రవాణా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది" అని ఆయన తెలిపారు. ఈ కొత్త వాటర్ టాక్సీ సర్వీసు ద్వారా ముంబై, నవీ ముంబై మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని మంత్రి వివరించారు. "ఈ జల రవాణా సేవ నవీ ముంబైలోని వివిధ ప్రాంతాలను ముంబైతో కలుపుతుంది. ప్రయాణ సమయం సుమారు 40 నిమిషాలు పడుతుంది. ఈ వాటర్ టాక్సీ సర్వీసులలో ఎలక్ట్రిక్ బోట్లను ఉపయోగించడం వల్ల కాలుష్యం తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుంది. ముంబైలో ట్రాఫిక్ రద్దీ కూడా తగ్గి ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతి లభిస్తుంది" అని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి 150 రోజుల కార్యక్రమంలో భాగంగా ఓడరేవుల శాఖ మొదటి మూడు స్థానాల్లో నిలిచేందుకు కృషి చేయాలని మంత్రి రాణే ఉద్ఘాటించారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. 150 రోజుల కార్యక్రమానికి ఓడరేవుల శాఖ పూర్తి స్థాయిలో సన్నద్ధం




కావాలని ఆయన ఆదేశించారు. వివిధ రాష్ట్రాల్లో పోర్టుల నిర్వహణకు ఉపయోగిస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. "బోట్లను ట్రాక్ చేయడానికి ఒక యాప్ అభివృద్ధి చేయాలి. ఓడరేవుల అభివృద్ధి, బోట్ల నియంత్రణ కోసం శాఖ సొంతంగా ఆధునిక వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలి. ఈ దిశగా తాజా సమాచారం తెలుసుకోవడానికి అధ్యయన పర్యటనలు నిర్వహించాలి" అని మంత్రి తెలిపారు. సమగ్ర అధ్యయనం చేసి ప్రణాళిక రూపొందించాలని, పెండింగ్‌లో ఉన్న నియామకాలు, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆయన స్పష్టం చేశారు. "రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి, గ్రీన్ పోర్టుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి" అని ఆయన అన్నారు.

# ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తుంది: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలను జరుపుకుందాం అనుకున్నప్పుడు తెలంగాణ ఎన్నారైలు ఏకగ్రీవంగా సూచించిన నగరం డాలస్ అని తెలిపారు. ఇవాళ తనకు అమెరికాలో ఉన్నట్టు అనిపించడం లేదని. వేలాదిగా తరలివచ్చిన ఎన్నారైలు, వాళ్ల ఉత్సాహాన్ని చూస్తుంటే హైదరాబాద్‌లో ఉన్నట్టే అనిపిస్తుందని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో 2015లో పెట్టుబడుల కోసం డాలస్ నగరానికి వచ్చానని గుర్తుచేశారు. ఆనాడు ఆత్మవిశ్వాసంతో.. భవిష్యత్తు మీద నమ్మకంతో.. తెలంగాణ తరఫున కేసీఆర్ దూతలుగా మేము చెప్పిన మాటలు, చేసిన వాగ్దానాలు నెరవేర్చడంతో పాటు చెప్పనివి కూడా ఎన్నో చేసి చూపించినందుకు గర్వంగా అనిపిస్తుందన్నారు.

మీలాగే బక్క పలచని మనిషి ఒక స్వప్నాన్ని చూశాడు

జీవితంలో కలలు చాలా మంది అంటారు. కానీ కొందరే సాకారం చేసుకుంటారని కేటీఆర్ అన్నారు. ' ఒక విశ్వాసంతో, ఒక నమ్మకంతో, గుండె నిబ్బరంతో, తమ నమ్మకాన్ని పెట్టుబడిగా మలిచి స్వశక్తితో పైకి ఎదగడాన్ని చాలామంది అమెరికన్ డ్రీమ్ అంటారని.. మీరు ఎలా అయితే ఒక స్వప్నాన్ని చూశారో 2001 సంవత్సరంలో ఒక బక్క పలచని మనిషి కూడా ఒక కల కన్నాడు. ఆ కల తన కోసం కాదు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కోసం కన్నాడు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహాత్ముడి స్ఫూర్తితో.. బోధించు సమీకరించు పోరాడు అని చెప్పిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా.. ఐ హేవ్ ఏ డ్రీమ్ అని గర్జించిన మార్టిన్ లూథర్ కింగ్ స్ఫూర్తిగా చిమ్మచీకట్లలో ఒకే ఒక్కడుగా బయలుదేరి ఉద్యమ బాట నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపండి అని పిలుపునిచ్చిన ఒకే ఒక నాయకుడు కేసీఆర్. శూన్యం నుంచి సునామి సృష్టించి, తెలంగాణ మిషన్ ఇంపాజిబుల్ అన్న పరిస్థితి ని మిషన్ పాజిబుల్ అన్న పరిస్థితికి తెచ్చి ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్. ఆనాడు కేసీఆర్ పిలుపు మేరకు సకలజనులు ఏకమై అపూర్వ పోరాట సన్నివేశాలను ఆవిష్కరించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నారు.' అని తెలిపారు.

మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తాం

అమెరికా గడ్డపై కూడా ఎన్నారైలు.. మాతృభూమి కోసం జై తెలంగాణ అని నినదించి తమ పోరాట స్ఫూర్తిని ఘనంగా చాటారని కేటీఆర్ అన్నారు. కుట్రలను ఛేదించి, కుతంత్రాలను ఎదిరించి,



అవమానాలను అధిగమించి అవరోధాలను కూకటి వేళ్ళతో పెకిలించి ఉద్యమ రథసారథి కేసీఆర్ నాయకత్వంలో ఏదైతే ఈ సుదీర్ఘ ప్రయాణం జరిగిందో ఇది దేశ రాజకీయ చరిత్రలోనే అత్యంత కీలకమైన రాజకీయ అధ్యాయమని తెలిపారు. మళ్లీ మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తామని.. తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు.

### మన ఆత్మగౌరవం ఆకాశమే హద్దుగా ఉప్పొంగింది

' ఏ దేశమేగినా.. ఏ పీటమెక్కినా.. పుట్టిన గడ్డ పేరు వినగానే ఎవరికైనా పులకింత కలుగుతుంది. ఇక్కడ డల్లాస్ లో జై తెలంగాణ అని అందరూ నినదించినప్పుడు గుండెలనిండా మన ఆత్మగౌరవం ఆకాశమే హద్దుగా ఉప్పొంగింది.' అని అన్నారు. ' మాతృభూమి మీద మమకారంతో ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి వందనం.. అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు' తెలిపారు.

### పొజిషన్‌లో ఉన్నా.. అపోజిషన్‌లో ఉన్నా.. మాకు తెలంగాణనే ఫస్ట్!

పదేళ్లపాటు ప్రభుత్వంలో ఉన్నప్పుడు దాన్ని బరువులా భావించలేదని.. బాధ్యతలా భావించామని తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితోనే ప్రభుత్వాన్ని నడిపినందుకు అనితర సాధ్యమైన ఎన్నో విజయాలు సొంతమయ్యాయని అన్నారు. విడిపోతే విఫల రాష్ట్రం అవుతుందని హేళన చేసిన చోటనే విజయకేతనం ఎగరవేశామని.. మిమ్మల్ని పరిపాలించే నాయకులు ఉన్నారా అని గెలిచేసిన నోళ్ళతోనే మాకు కూడా మీలాంటి నాయకులు ఉంటే బాగుంటుందనిపించామని గుర్తుచేశారు. స్వరాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడంలో ఏ ఒక్క అవకాశాన్ని కూడా కేసీఆర్ నాయకత్వంలో వదులుకోలేదని తెలిపారు. మొన్నటి ఎన్నికల్లో ఓట్లల్లో వెనుకబడ్డాం కావచ్చు కానీ తెలంగాణను ప్రేమించడంలో ఎన్నటికీ వెనుకబడమని స్పష్టం చేశారు. పొజిషన్‌లో ఉన్నా అపోజిషన్ లో ఉన్నా కచ్చితంగా మాకు తెలంగాణ ఫస్ట్, ఇండియానే ఫస్ట్ అని తెలిపారు.

ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తుంది

అమెరికాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ మట్టి వాసనను మోసుకొచ్చి అగ్రరాజ్యంలో వెదజల్లుతున్న ప్రతిభావంతులు మీరు.. ఖండాలను దాటి వచ్చి తెలంగాణ జెండాను రెపరెపలాడిస్తున్నది మీ నైపుణ్యమని కొనియాడారు. ' మీ విజ్ఞానం మీ దక్షతకు వందనం.. తెలంగాణ రత్నాలు మీరు. భారతజాతి ముద్దుబిడ్డలు మీరు. తెలుగు తేజాలు మీరు. ఉద్యోగాల్లోవ్యాపారాల్లో పారిశ్రామిక రంగంలో మీ సత్తాను, సమర్థతను ప్రదర్శిస్తూ వేల మైళ్ల దూరంలో రాణిస్తూ భారత మాత ముద్దుబిడ్డలుగా తెలంగాణ తెలివికి ప్రతీకలుగా నిలుస్తున్న మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.' తెలిపారు. నాటి ఉద్యమంలో అయినా.. పదేళ్ల ఉజ్వల ప్రయాణంలో అయినా తెలంగాణ ఎన్నారైలు పోషించిన పాత్ర అద్వితీయమని కేటీఆర్ కొనియాడారు. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ సువర్ణ అక్షరాలతో మీ పాత్ర లిఖించబడి ఉంటుందని తెలిపారు .ఇక్కడ కనిపిస్తున్న ఆడబిడ్డలు పుట్టిన గడ్డకు వేలాది మైళ్ల దూరంలో ఉన్నా ఏనాడు బతుకమ్మను మరిచిపోలేదని అన్నారు. బతుకునిచ్చిన తెలంగాణ తల్లిని కూడా మర్చిపోలేదన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కంటికి రెప్పలా కాపాడుతూ పిల్లలకు భారతీయ సంస్కృతిని నేర్పిస్తున్న ఆడబిడ్డలందరికీ పేరుపేరునా హృదయపూర్వక వందనాలు తెలిపారు.

అమెరికా విద్యార్థులకు అండగా ఉంటాం

అమెరికాలో మన విద్యార్థులకు వస్తున్న ఇబ్బందులను తొలగించడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందని కేటీఆర్ తెలిపారు. లీగల్ సెల్ ఏర్పాటు చేసి మన విద్యార్థులకు అండగా నిలబడతామని స్పష్టం చేశారు. కేసీఆర్ దూతగా మీకు మాట ఇస్తున్నానని చెప్పారు.. విజ్ఞాన ఆధారిత సమాజాలే ఇవాళ ప్రపంచంలో అగ్రగాములుగా ఉన్నాయని తెలిపారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి అంతగా భయపడాల్సిన

# సంపాదకీయం

## ఆదిమ జాతుల అస్తిత్వ పెనుకేక

కెన్యాలో బ్రిటిష్ వలస పాలనకు, వలస పాలన అనంతరం పాలించిన స్వదేశీ పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, చింతనాపరుడు, సామాజిక శాస్త్రవేత్త, విప్లవ రచయిత గూగీ వా థియాంగో మే 28న అమెరికా లోని జార్జియాలో కన్ను మూసాడు. ఐరోపా కేంద్రీకృత చర్చల ఆధిపత్య ధోరణులను తమ రచనలతో, మేధా సంపత్తితో తుత్తునియలు చేసిన వారిలో ఎడ్వర్డ్ సయీద్, గూగీ వా థియాంగో ముందు వరసలో ఉంటారు. సయీద్ 1935లో పాలస్తీనాలో, గూగీ 1938లో కెన్యాలో పుట్టారు. విషాదం ఏమిటంటే, ఇద్దరూ పుట్టిన నేల మీద రక్షణ లేక, దశాబ్దాలపాటు ప్రవాసులు గానే బతికారు. 'ఓరియంటలిజం' రచనతో ఎడ్వర్డ్ సయీద్బీ 'డీకాలనైజింగ్ ద మైండ్', 'మూవింగ్ ద సెంటర్' రచనలతో గూగీ తమవైన మేధా తాత్త్విక మార్గాల్ని రహదారులుగా వేసారు. ఈ ఇద్దరి ప్రస్తావనా లేకుండా ఆధునిక సామాజిక శాస్త్రాలు అసంపూర్ణం. మూల వాసుల మౌఖిక గాథలను పారవశ్యంతో ప్రపంచ యవనిక మీద నిలబెట్టిన సాహసి గూగీ. తండ్రి థియాంగో 'గికుయు' తెగకు చెందిన ఒక విస్తాపితుడు, ఇద్దరు అన్నలు 1950ల్లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మౌ మౌ సాయుధ పోరాటంలో అమరులు. గూగీ బాల్యం ఈ సాయుధ పోరాటం నేపథ్యంగా గడిస్తే, యవ్వనం స్వీయపాలన వచ్చాక కొనసాగిన నియంతల పాలన నేపథ్యంగా గడిచింది. ఆంగ్ల సాహిత్యం చదువుకుని నైరోబి విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా వృత్తి జీవితం మొదలుపెట్టాడు. అధ్యాపకుడిగా ఉన్న కాలంలోనే ఆయనపై రాజ్యం కన్నెర్ర చేసింది. దీనికి కారణం వలస పాలన అనంతరం కెన్యా పాలకుల దాష్టీకాలపై ఆయన చేసిన రచనలు. మొదట 'జేమ్స్ గూగీ' పేరుతో ఇంగ్లీషులో రచనలు చేసిన గూగీ తదనంతరం కాలంలో వలసవాద చిహ్నమైన 'జేమ్స్'ను తన పేరు నుండి తొలగించుకున్నాడు. ఇంగ్లీషును వదిలి మాతృభాషలైన 'గికుయు', 'స్వాహిలి' భాషలలో రాయటం మొదలుపెట్టాడు. ఈ నిర్ణయం తోనే ఆయన సాహిత్య రాజకీయ కార్యాచరణ మొదలైంది. ఆ క్రమంలో స్థానిక భాషలకు మౌఖిక సాహిత్యం ఎంత ముఖ్యమో బలంగా వాదించాడు. ఒక దశలో ఇంగ్లీష్ డిపార్టుమెంటులను రద్దు చేయాలి అనేదాకా పోయాడు. పంతొమ్మిది వందల యాభైలలో సాయుధ రాజకీయాల తర్వాత, కెన్యా వలస పాలన నుంచి విముక్తం అయ్యాక, డెబ్బయ్యవ దశకంలో తన సహచర నాయకులు పాలకులుగా మారడం మూలంగా, గూగీ బలవంతపు ప్రవాసిగా మారాల్సి వచ్చింది. మాతృదేశాన్ని వదిలిన తర్వాత దశాబ్దాలపాటు ప్రవాసి గానే బతికాడు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో తులనాత్మక సాహిత్యం %-అనువాద విభాగానికి అధిపతిగా పనిచేశాడు. పూర్వీకులు వారసత్వంగా కాపాడుకున్న అపారమైన జానపథ కథలు, ఇతిహాసాలతోపాటు, కెన్యా సాయుధ పోరాటం భూమికగా పనిచేసిన గెరిల్లా వీరుల సాహస గాథలే గూగీ రచనల సారం. కెన్యా దేశంపై వలస పాలన తెచ్చిమోపిన ఆంగ్ల విద్య ఎలా స్థానిక భాషలను, సంస్కృతులను ధ్వంసం చేసిందో ఆయన ప్రతి రచన లోనూ చూడగలం. వలసవాద అణచివేతను ఆయనతోపాటు ఆయన సృష్టించిన పాత్రలూ ఎదుర్కోవటం ఒక విశేషం. 'మాటిగిరి' అనే నవలలో మాటిగిరి పాత్ర మీద పోలీసులు లుక్ అవుట్ నోటీసు కూడా ఇచ్చారు! ఆయన రచనల్లోని పాత్రలు కూడా పాలకులను వణికించాయంటే వాటి బలాన్ని, ప్రాసంగికతను అర్థం చేసుకోవచ్చు. 'వీప్ నాట్, చైల్డ్', 'ద రివర్ బిట్వీన్', 'అ గ్రైన్ ఆఫ్ వీట్', 'పెటల్స్ ఆఫ్ ద బ్లడ్', 'డెవిల్ ఆన్ ద క్రాస్', 'మాటిగిరి', 'విజార్డ్ ఆఫ్ క్రౌ' వంటి నవలలతో బాటు కథలు, నాటకాలు, 'డి కాలనైజింగ్ ద మైండ్', 'పెన్ పాయింట్స్ అండ్ గన్ పాయింట్స్', 'బారెల్ ఆఫ్ పెన్', 'మూవింగ్ ద సెంటర్' వంటి నాన్ ఫిక్షన్, జైలు డైరీ, యుద్ధకాలం నాటి జ్ఞాపకాలు... మొదలైనవి గూగీ ప్రసిద్ధ రచనలు. "చరిత్రలో భాష సంస్కృతులనేవి ప్రజల సామూహిక జ్ఞాపకాల నిధి" అంటాడు గూగీ. పూర్వీకులు వారసత్వ సంపదగా కాపాడుకుంటూ వచ్చిన ఆ నిధిని పాశ్చాత్య వలసవాదం, భాషా సామ్రాజ్యవాదం కబళిస్తున్నాయి అంటూ, ఆంగ్ల భాషా సాహిత్యాల స్థానే అంతరించిపోతున్న స్థానిక మూలవాసుల భాషలను అధ్యయనం చేయాలి అని బలంగా వాదించాడు. వలస వాదం తెచ్చిన క్రైస్తవ మతం, పాశ్చాత్య విద్య స్థానిక తెగల మధ్య ఎలాంటి అంతర్గత విభేదాలను, సాంస్కృతిక వైరుధ్యాలను పెంచి పోషిస్తున్నాయో, ఆ రెండు సమాజాల మధ్య పారుతున్న నది సజీవమైన జీవన విధానాన్ని ఎలా కాపాడుకుంటూ వస్తున్నదో 'ద రివర్ బిట్వీన్' నవలలో చూడగలం. ఇది కెన్యా దేశ కథ మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న జాతులు, వారి బాషా సంస్కృతుల వలపోత. ఈ ప్రపంచంలో నల్లవాడిని తెల్లవాడు, స్త్రీని పురుషుడు, కూలీని రైతు క్రమానుగతంగా దోపిడీ చేస్తున్నారుబీ వీరందరిలోనూ నల్ల జాతి స్త్రీ, వ్యవసాయ కూలీ అత్యంత వ్యవస్థీకృత హింసకు బలవుతున్నారు అంటాడు 'విజార్డ్ ఆఫ్ క్రౌ' నవలలో. ఇరవై తొమ్మిదేళ్ళ కిందట హైదరాబాద్‌లో అఖిల భారత విప్లవ సాంస్కృతిక సంస్థ జాతుల సమస్య మీద నిర్వహించిన సదస్సులో పాల్గొనటానికి గూగీ ఈ దేశం వచ్చాడు. హుస్నాబాద్‌లో అమరుల స్మృతిలో నిర్మించుకున్న ఆసియాలోనే అతిపెద్దదైన స్థూపాన్ని పారవశ్యంతో చూసాడు. "మీకు కనీసం అమరుల జ్ఞాపకాలను నిలబెట్టుకునే స్వేచ్ఛ అయినా ఉంది," అని సంతోష పడ్డాడు. ఆనాటికే తాను కెన్యా విడిచి అమెరికాలో ప్రవాసిగా బ్రతుకుతున్న వైనాన్నీ, పుట్టిన నేల మీద 'మౌ మౌ' సాయుధ పోరాట కాలంలో ప్రాణాలను కోల్పోయిన సహచరులనూ యాది చేసుకున్నాడు. మళ్ళీ ఏడేళ్ళ క్రితం 2018లో హైదరాబాద్ వచ్చాడు. అప్పుడు తన బాల్య యాది చద్దిమూటను వెంట పెట్టుకుని వచ్చాడు.

# 'దేవుడికేం హాయిగ ఉన్నాడూ, మానవుడే బాధలు పడుతున్నాడూ'



అనాదిగా జరుగుతున్నదీ, మనం అంతగా గమనించనిదీ ఏమిటంటే, ఈ చరాచర జగత్తు మొత్తానికి మనిషి తనే కేంద్రస్థానమనుకుంటాడుబీ ఈ విశ్వరచన అంతా తన కోసమేననీ, తనే సృష్టిచక్రం తిప్పు తున్నాననే భ్రమలోకి జారిపోతూ ఉంటాడు, తన బాధ ప్రపంచ బాధగా ఊహించుకుంటాడు. నిజానికి మనిషే కాదు, ప్రతి జంతువూ, చెట్టూ, పిట్టా కూడా అలాగే అనుకుంటాయేమో కూడా! కానీ కొంచెం సూక్ష్మంగా యోచిస్తే, దేవుడూ, లేదా ప్రకృతీ కూడా అంత హాయిగా ఏమీలేనట్టూ, తమవైన బాధలను, సమస్యలను ఎదుర్కొంటూనే ఉన్నట్టూ అర్థమవుతుంది. మనం దేవతగా భావించే భూమినే తీసుకుంటే, తన వందల కోట్ల సంవత్సరాల ఉనికిలో అదెన్ని బాధలు పడిందో, ఎన్నెన్ని అస్తిత్వ సమస్యల నెదుర్కొందో, ఎంతటి అస్థిరత్వానికి, అనిశ్చితికి గురైందో భూభౌతిక విజ్ఞానం మనకెంతో కొంత అవగాహన కలిగిస్తూనే ఉంది. మొదట భూమి మొత్తం మండిపోయే ఓ అగ్నిగోళం. క్రమంగా ఉపరితలం చల్లబడుతూ వచ్చింది. అయినా ఇప్పటికీ లోపల, తాపమానం మీద వందల, వేల డిగ్రీల మేరకు సెగలూ, పొగలూ కక్కుతూనే ఉందంటారు. ఆ పైన లక్షల సంవత్సరాల నిడివిగల మంచుయుగాలు, జలప్రళయాలు, అగ్నిపర్వత విస్ఫోటాలు, అంతర్గత ప్రకంపనాలతో అతలాకుతలమవుతూనే వచ్చింది. అప్పుడు తను కూడా మనిషిలానే, తనకన్నా పైన ఉన్న ఏ తీవ్రశక్తినో ఉద్దేశించి, 'దేవుడికేం హాయిగ ఉన్నా'డని పాడుకునే ఉంటుందేమో! మరీముఖ్యంగా తన ప్రకృతి గమనానికి సంబంధించి భూమి తనదైన ఓ ఋతుభ్రమణాన్ని నిర్దేశించుకుని అదే స్థిరమూ, శాశ్వతమూ అని కూడా భ్రమిస్తూ ఉండచ్చు. ఇక్కడే మనిషికీ, భూమికీ మరో పోలిక. మనిషి కూడా తనదైన ఓ ఋతుచక్రాన్ని కల్పించుకుని, దానినో కాలచక్రంలో బంధించాననుకుంటాడు. తను కోరుకున్నట్టే అవి తిరుగుతూ ఉంటాయనుకుంటాడు. కానీ, తన పైనున్న శక్తులు తను నిర్దేశించుకున్న ఋతుభ్రమణాన్ని తలకిందులు చేయగలవన్న ఎరుక భూమికి తరచు తప్పినట్టే, ప్రకృతి తన ఋతుచక్రాన్ని వెనక్కి తిప్పగలదన్న ఎరుక మనిషికీ తప్పుతుంది. అసలు ప్రకృతీ, తనూ అనుసరించే ఋతుకాల సూచికలు ఒకటే కావాల్సిన అవసరం లేదన్న గ్రహింపూ మనిషికి లోపిస్తూ ఉంటుంది. ఇంతకీ సంగతేమిటంటే, ఈ ఏడాది దేశంలోని పలు ప్రాంతాలు గ్రీష్మతాపాన్ని చవిచూడకుండానే వర్షర్తువు చొరబడిపోయింది. ఆ విధంగా గ్రీష్మానికి, వర్షర్తువుకు మనం నిర్దేశించుకున్న కాలిక మైన హద్దుల్ని ప్రకృతి మరోసారి చెరిపేసింది. దాంతో వాతావరణ, పర్యావరణ శాస్త్రవేత్తలు రంగంలోకి దిగిపోయి వర్షపాతానికి సంబంధించిన చారిత్రకమైన గణాంకాలు, ఇతర వివరాల కవిలె కట్టల్ని బయటికి తీసి శోధించడం ప్రారంభించారు. కేరళనే తీసుకుంటే, నైరుతి ఋతుపవనాలు 1975, 1990 తర్వాత మళ్ళీ ఇప్పుడే అక్కడికి వారం రోజుల ముందు అడుగుపెట్టాయంటున్నారు. దేశం ఇతర ప్రాంతాలలో ఇలా జరగడం 2009 తర్వాత మళ్ళీ ఇప్పుడేనంటున్నారు. ఆ పైన ఈసారి కేరళతోపాటు, తమిళనాడులోనూ, కర్ణాటక, మహారాష్ట్రలలోని అత్యధిక ప్రాంతాలలోనూ నైరుతి ఋతుపవనాలు మామూలు గడువుకన్నా ముందు రావడమే కాకుండాబీ ఒకే రోజున ఒకేసారి పెద్ద ఎత్తున ముంచెత్తడాన్ని విశేషంగా చూపుతూ, ఇలా జరగడం 1971 తర్వాత ఇదే మొదటిసారి అంటున్నారు. మళ్ళీ ఇంకోవైపునుంచి చూస్తే, 1970లనుంచీ ఒక పద్ధతి ప్రకారం ఋతుపవనాల రాకలో ఆలస్యం జరుగుతోందంటున్నారు. మొత్తంమీద సంవత్సరాల వారీగా వర్షర్తువు చరిత్రనైతే నమోదు చేయగలుగుతున్నా, అది ఒక్కోసారి గడువు కన్నాముందే ఎందుకు తొలకరించి పలక రిస్తుందో, ఒక్కోసారి ఎందుకు వేళతప్పిన అతిథి అవుతుందో ఇప్పటికీ కారణాలు అంతుబట్టక శాస్త్రవేత్తలు తలలు బద్దలు కొట్టుకుంటున్నారు. అలాగని వాతావరణ, పర్యావరణ రంగాల్లో వైజ్ఞానికంగా మనం వేసిన అంగలు చిన్నవేమీ కావు. వర్షాలు ఎందుకు పడతాయో, ఎందుకు పడవో మనకిప్పుడు బాగా తెలుసు. నేలమీది శీతోష్ణాలు, సముద్రాలమీది శీతోష్ణాలు చెట్టపట్టాలు వేసుకుని విడతలవారీగా అల్పపీడనాలను సృష్టిస్తూ వర్షపాతానికి ఎలా కారణమవుతాయోబీ మారిషస్, మడగాస్కర్ల సమీపంలో పుట్టుకొచ్చే సోమాలీ నిమ్నవాయువులూ, పసిఫిక్ గాలులూ అరేబియా సముద్రం, బంగాళాఖాతాల దాకా వ్యాపించి మన గడ్డమీద వర్షాలకు, లేదా వర్షాభావాలకూ కూడా ఎలా దోహదం చేస్తాయో, ప్రత్యేకించి హిమాలయాలు మన దగ్గర వర్షసామ్రాజ్యాన్ని ఎలా శాసిస్తున్నాయో మనకిప్పుడు మరింత స్పష్టంగా తెలుసు. అసాధారణ ఉపరితల ఉష్ణోగ్రతలను సంకేతించే 'ఎల్ నినో', అంతే అసాధారణ శీతలత్వాన్ని సూచించే 'లా నినా' అనే వాతావరణ ధోరణులకూ %-% వర్షాల రాకడకూ, పోకడకూ, ఇతర పరిణామాలకూ ఉన్న సంబంధం గురించిన అవగాహన కూడా మనకుంది. అయినాసరే, గడువుకు ముందే వర్షాలు, వర్షాభావాలూ, వర్షాలస్యాల వెనుక ప్రకృతి అనుసరించే సూత్రబద్ధత ఏమిటో ఇప్పటికీ అంతుబట్టని బ్రహ్మపదార్థంగానే ఉంది. మనకు సరే, ప్రకృతికి మాత్రం అది అంతుబట్టిందా అన్నది అంతిమ ప్రశ్న. అదలా ఉంచితే, ముందుస్తు వర్షాలు రేపటి ఆశల విరిజల్లులను తలపించి సంతోషభరితం చేస్తాయి కానీ, దురదృష్టవశాత్తూ ప్రతిసారి అవి వర్షపుష్కలత్వానికి హామీ ఇవ్వకపోవచ్చని శాస్త్రవేత్తలు పెదవి విరుస్తున్నారు. వారి భయాలు నిజం కాకూడదని మనసారా కోరుకుందాం

# మహానాడు 'ఆత్మ'కథ!

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించుకొని చనిపోయిన వారి ఆత్మలను ఆవాహన చేయొచ్చన్న మాట. తెలుగుదేశం పార్టీ మహానాడును చూసిన తరువాత ఈ సంగతి తెలిసి వచ్చింది. ఆవాహన చేసుకున్న ఆత్మలతో మన పుర్రెకు తోచిన విధంగా మాట్లాడించవచ్చు. చరిత్రను చెరిపేయవచ్చు. వక్రీక రించవచ్చు. నిజాలపై నీళ్లు చల్లవచ్చు. అసత్యాలకు ఆజ్యం పోయవచ్చు. మన మేధోజనిత స్క్రిప్టును చనిపోయిన వారి ఆత్మలతో చదివించవచ్చు. కొత్త పుంతలు తొక్కిన ఈ టెక్నాలజీ వాడకాన్ని చూసిన తర్వాత వింత వింత అనుమానాలు కలుగు తున్నాయి. ముందు ముందు మహాత్ముడి ఆత్మను ఆవాహన చేయించి గాడ్సేకు కితాబునిప్పించే రోజులు కూడా వస్తాయేమో! గాడ్సే భక్తులు పుట్టుకొస్తున్న కాలం కదా ఇది. మహానాడు వేదికపై స్క్రీన్ మీద కనిపించిన ఎన్టీఆర్ బొమ్మ విచిత్రంగా మాట్లాడుతుంది. తెలుగుదేశం పార్టీ ఆశయాలను తన తర్వాత చంద్రబాబు గొప్పగా కొనసాగిస్తున్నారట! హైదరా బాదుకు తాను సాంస్కృతిక వారథిగా నిలబడితే, చంద్రబాబు సాంకేతిక వారథిగా నిలిచిపోయారట! రెండు రూపాయలకు కిలో బియ్యంతో తాను పేదవారి కడుపు నింపితే, 'పి%-%4' పథకం తెచ్చి పేదరికాన్ని పారద్రోలేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారట! ఎన్టీఆర్ బొమ్మలోని కృత్రిమ ఆత్మ పలికిన పలుకులే ఇవి. ఎన్టీఆర్‌కు వారసుడు ఎవరో కూడా ఆత్మ తేల్చే సింది. తన వారసత్వానికి వన్నె తెస్తున్న లోకేష్‌ను 'భళా మన వడా' అని కూడా ఏఐ ఆత్మ ఆశీర్వదించింది. ఎన్టీఆర్ జీవించి ఉన్న రోజుల్లో ఒకసారి తన వారసునిగా బాలకృష్ణ పేరును ఆయన ప్రకటించిన సంగతి అప్పటి వారికి గుర్తుండే ఉంటుంది. మహానాడులో ఎన్టీఆర్ ఆత్మ ప్లేట్ మారు స్తుందని బాలయ్యకు ముందే తెలుసా? అందుకే ఈ కార్య క్రమానికి దుమ్మా కొట్టారా? మహానాడు కంటే అతి ముఖ్యమైన మరో కార్యంలో లగ్నమై ఉన్నందువల్ల కూడా రాకపోయి ఉండవచ్చు. ఒక్క బాలయ్యే కాదు... నందమూరి వంశాంకురాలేవీ ఈ జాతరలో కనిపించలేదని మీడియా రిపోర్టులు వెల్లడి స్తున్నాయి. ఈ మహానాడులో నారా వారసుడే చక్రం తిప్పు తారని అందరూ ఊహించిందే. కాకపోతే పార్టీని శాసించే స్థాయి తనదేనని ఆయనే స్వయంగా ప్రకటించుకుంటారని ఎవరూ ఊహించలేదు. పార్టీ కోసం లోకేష్ ఆరు శాసనాలను ప్రకటించారు. శాసనమంటే అందరూ శిరసా వహించవలసిందే కదా! ఆరు శాసనాల పేర్లు కూడా విచిత్రంగా ఉన్నాయి. సామాన్య కార్యకర్తలు ఆ పేర్ల భావాన్ని అర్థం చేసుకోవడానికి ప్రత్యేకంగా ఒక ఎల్లో బుక్కును అచ్చేయవలసిన అవసరం రావచ్చు. సరిగ్గా 30 ఏళ్ళ కింద ఎన్టీఆర్‌కు చంద్రబాబు బృందం వెన్నుపోటు పొడిచి పార్టీని, ప్రభుత్వాన్ని లాగేసుకున్న సంగతి జగమెరిగిన చరిత్ర. మూడు దశాబ్దాల తర్వాత ఇప్పుడు ఆయన ఆత్మకు సైతం బాబు పార్టీ వెన్నుపోటు పొడవడం విస్మయానికి గురి చేస్తు న్నది. మరణానికి ముందు వివిధ ఇంటర్వ్యూలలో, ప్రెస్ మీట్ లలో చంద్రబాబు గురించి ఎన్టీఆర్ ఏమని మాట్లాడారో తెలి యని వారెవరు? తండ్రిని కారాగారంలో బంధించి, సోదరులను హతమార్చి సింహాసనాన్ని హస్తగతం చేసుకున్న ఔరంగజేబుతో చంద్ర బాబును ఎన్టీఆర్ పోల్చారు. తన దగ్గర వినయం నటిస్తూనే పథకం ప్రకారం గోతులు తవ్విన నమ్మకద్రోహిగా నిందించారు. చరిత్ర హీనుడు అతగాడని ధ్వజమెత్తారు. చంద్రబాబుపై ఎన్టీఆర్ చేసిన విమర్శలకు సంబంధించిన వీడియోలు ఇప్పటికీ అందుబాటులోనే ఉన్నాయి. అంతలోనే ఆయన ఆత్మ (అటువంటివి ఉంటాయని నమ్మితే) యూ%-%టర్న్ తీసుకున్నట్టు ఎలా చిత్రించగలిగారు? జాతీయస్థాయిలో ఎన్డీఏ కూటమికి పెద్దన్నగా ఉన్న పార్టీ వెయ్యేళ్ల భారత చరిత్రను తిరగరాసే పనిలో ఉన్నది. అదే స్ఫూర్తితో ఈ ముప్పయ్యేళ్ల ఆంధ్ర చరిత్రను బాబు కూటమి తిరగరాయాలని భావిస్తున్నదా? గూగుల్‌లో వెన్నుపోటు అనే అక్షరాలు టైప్ చేస్తే చంద్రబాబు బొమ్మ కనిపించని రోజు రావాలని ప్రయత్నిస్తున్నదా? ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే అది నిజమైపోతుందనే గోబెల్స్ సూత్రాన్ని గడచిన 30 ఏళ్లుగా చంద్రబాబు పార్టీ, ఎల్లో మీడియా బాగా ఒంట పట్టించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటినుంచే ప్రయత్నం చేస్తే ఇంకో పదేళ్లకో, ఇరవై ఏళ్లకో వెన్నుపోటు కథను




బుట్టదాఖలు చేయవచ్చనే విశ్వాసంతో ఉన్నట్టు కనిపిస్తున్నది. అటువంటిదేమీ జరగలేదని, ఎన్టీఆర్ ప్రోద్బలంతోనే, ఆయన ఆశీర్వాదంతోనే చంద్రబాబు ఈ పవిత్ర కార్యాన్ని నెరవేర్చారని చెప్పే కొత్త పరిశోధనలు కూడా ఎల్లో మీడియా వెలువరించవచ్చు. అందుకు ఈ మహానాడులో నాంది పలికారనుకోవాలి. ఒక పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంలో జరుగుతున్న పార్టీ మహాసభల మీద ప్రజలకు కొంత ఆసక్తి ఉంటుంది. ఎన్నికల హామీల అమలుపై సమీక్ష ఉంటుందని, అమలు చేయలేకపోయిన అంశాలపై వివరణ ఉంటుందని, పరిపాలనా తీరుతెన్నులపై ఆడిట్ ఉంటుందని ఆశిస్తారు. విచిత్రంగా ఈ మహానాడులో ఇవేమీ జరగలేదు. ప్రతిపక్ష నాయకుడైన జగన్ మోహన్ రెడ్డిని తిట్టిపోయడమనేది ప్రతి వక్త ప్రసంగంలోనూ తప్పనిసరి అంశంగా నిర్ధారించినట్టున్నారు. అధినేతల దగ్గర మార్కులు కొట్టేయడానికి వక్తలందరూ దాన్ని తూచా తప్పకుండా పాటించారు. మహానాడు తేదీలకు ముందే తెనాలిలో జరిగిన దారుణ సంఘటన వెలుగులోకి వచ్చింది. దళిత యువకులను బహిరంగంగా నడిరోడ్డుపై పడుకోబెట్టి వారి కాళ్లు కదలకుండా ఒక పోలీసు తొక్కిపట్టి మరో పోలీసు అధికారి వారి అరికాళ్ళ మీద లాఠీతో బాదుతున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. బాధతో ఆ యువకులు చేస్తున్న ఆర్తనాదాలు హృదయ విదారకంగా ఉన్నాయి. ఈ అమానుష ఘటన మహానాడులో చర్చకు వచ్చి ఉండాలి. హోం మంత్రి సంజాయిషీ ఇచ్చి ఉండాలి. అటువంటి దేమీ లేకపోగా జరిగిన సంఘటనను పోలీసు ఉన్నతాధికారులు నిస్సిగ్గుగా సమర్థించుకుంటున్నారు. మహానాడు సమయంలోనే టెన్త్ క్లాస్ పరీక్ష పత్రాల రీవాల్యుయేషన్ బాగోతం బయటపడింది. పరీక్ష పత్రాల మూల్యాంకనం ఒక ప్రణాళిక, పద్ధతి లేకుండా ఇష్టారాజ్యంగా జరిగి, ఆరు లక్షల కుటుంబాల్లో ఆవేదన నింపింది. ఫలితంగా ఎన్నడూ లేనంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు పెట్టుకున్నారు. పదకొండు వేల పరీక్షా పత్రాల మార్కుల లెక్కింపులో పొరపాట్లు జరిగినట్టు వెల్లడైంది. ఆ పొరపాటు ఒకటి రెండు మార్కులు కాదు. కొన్ని పేపర్లలో యాభై మార్కుల వరకు తేడాలొచ్చాయి. కొన్ని సమాధానాలకు మార్కులే వేయని వైనం కూడా బయటపడింది. ఇది అసా ధారణం. రికార్డు సమయంలో ఫలితాలు వెల్లడించాలన్న దుగ్ధతో టీచర్ల మెడ మీద కత్తి పెట్టినందువల్లనే ఇలా జరిగిందని అనుభవజ్ఞులు చెబుతున్నారు. జగన్ మోహన్ రెడ్డి అపురూపంగా చూసుకున్న విద్యా వ్యవస్థను ఒక్క ఏడాదిలోనే నేలకేసి కొట్టిన ఈ నిర్లక్ష్యంపై సర్వత్రా అసహనం వ్యక్తమవుతున్నది. దీనిపై మహానాడులో చర్చ జరిగి ఉండాలని జనం కోరుకుంటారు. విద్యామంత్రి వివరణ ఇస్తారని ఆశిస్తారు. కానీ ఆయన వివరణ ఇవ్వలేదు. హాజరైన ప్రతినిధులు అడిగే సాహసం చేయలేదు. ఈ రెండు అంశాలే కాదు, పాలనాపరమైన ఏ అంశం పైనా చర్చ జరగ లేదు. నిర్వాహకులు రాసిచ్చిన తీర్మానం కాపీని చదవటమే నాయకులు చేసిన పని. ఎన్నికలకు ముందు ఇబ్బడిముబ్బడిగా చేసిన వాగ్దానాల గురించి గానీ, అందులో ముఖ్యమైన 'సూపర్ సిక్స్' గురించి గానీ ఏ చర్చా లేదు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పి నట్టున్నారు. 15 నెలల అధికారం కరిగిపోయిన తర్వాత అమలు చేస్తారట! త్వరలో 'తల్లికి వందనం' ఇస్తామని చెబుతున్నారు. 80 లక్షల మంది విద్యార్థులకు ఇవ్వాల్సిన గత సంవత్సరపు బకాయి గురించి మాత్రం మాట్లాడటం లేదు. 'అన్నదాతా సుఖీభవ', 'నిరుద్యోగ భృతి', 'ఆడబిడ్డ నిధి' వంటి కీలకమైన హామీల సంగతి మాట మాత్రంగానైనా మహానాడులో ప్రస్తావనకు రాలేదు.మరి మహానాడులో ఏం మాట్లాడారు? తండ్రి%-%కొడుకుల భజన, ప్రతిపక్ష నేతపై దూషణ... ఈ రెండూ కంపల్సరీ సబ్జెక్టులుగా కనిపించాయి. వీటితో పాటు అసత్య వాణి, మోసపూరిత వైఖరి, వంచనా శిల్పం, అధికార దాహం అనే నాలుగు అంశాలు మహానాడులో అంతర్లీనంగా ప్రవహించాయి. చరిత్రను వక్రీకరించే విధంగా కృత్రిమ మేధ సాయంతో ఎన్టీఆర్ 'ఆత్మ' పేరుతో చెప్పించిన మాటల దగ్గర నుంచి మూడు రోజులపాటు జరిగిన అన్ని ఉపన్యాసాల్లో అసత్యాలు, అర్ధసత్యాలు కోకొల్లలుగా కనిపిస్తాయి. ఎన్టీఆర్ పట్ల ప్రకటించిన భక్తి, వినయం అన్నీ బూటకమేనని, మోసపూరితమైనవని సభ జరిగిన తీరే తేటతెల్లం చేసింది. ఎన్టీ రామారావుకు భారతరత్న పురస్కారం దక్కాలన్న కోరిక తెలుగుదేశం శ్రేణులతో పాటు తెలుగు ప్రజల్లో చాలామందికి ఎప్పటినుంచో ఉన్నది. ఆ కోరిక మేరకు కనీసం కంటి తుడుపుగా ఒక తీర్మానాన్ని కూడా మహానాడు ఆమోదించలేదు. నిజానికి ఆ పురస్కారం కోసం కేంద్రంపై ఒత్తిడి తేగల స్థితిలో ఇప్పుడు తెలుగుదేశం పార్టీ ఉన్నది. ఆ పార్టీ మద్దతుపైనే కేంద్ర సర్కార్ ఆధారపడి ఉన్నది. అయినా చంద్రబాబు ఆ డిమాండ్ చేయరు. గతంలో వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు తాను చక్రం తిప్పానని చంద్రబాబు పలుమార్లు చెప్పుకున్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న కావాలనే డిమాండ్ మాత్రం ఆయన ఎప్పుడూ చేయలేదు. ఇప్పుడు కూడా చేయబోరని మహానాడు మరోసారి నిరూపించింది. ఈ మహానాడులో నందమూరి వంశస్థులు ఎవరూ కనిపించలేదని చెబుతున్నారు. బహుశా వచ్చే మహానాడులో నందమూరి తారక రామారావు బొమ్మ కూడా అదృశ్యం కావచ్చు. వంచనా శిల్పం కూడా అడుగడుగునా కనిపించింది. ఎన్నికలకు ముందు చేసిన 'సూపర్ సిక్స్'ను పక్కన పెట్టి యువనేత శాసన 'సిక్స్'ను ప్రవేశపెట్టారు. ఈ శాసనాలకు రూపకర్తలు ఎవరో చెప్పలేదు గనుక వాటి గురించి ప్రసంగించిన ఆయననే ఏకసభ్య శాసనసభగా పరిగణించాలి. అందులో 1) తెలుగు జాతి విశ్వఖ్యాతి, 2) యువగళం, 3) స్త్రీ శక్తి,4) పేదల సేవలో సోషల్ రీ ఇంజనీరింగ్, 5) అన్నదాతకు అండగా, 6) కార్యకర్తే అధినేత. ఈ పదబంధాల అర్థతాత్పర్యాలను ఏలినవారు ప్రత్యేకంగా విడుదల చేసిన తర్వాతే వీటి గుణ దోషాల గురించి మాట్లాడగలుగుతాము. మహానాడులో కనిపించిన మరో అంశం అంతులేని అధికార దాహం. స్వయంగా పార్టీ అధ్యక్షుడైన ముఖ్యమంత్రి తరతరాలు తమ కుటుంబమే పరిపాలించాలన్న కోరికను ఎటువంటి శషభిషలు లేకుండా కుండబద్దలు కొట్టి చెప్పారు. ఒకసారి గెలిపించటం మరోసారి ఓడించడం వంటి వైకుంఠపాళీ వద్దని,

# ఆద్యకళలను అడ్డుకోవడం దారుణం!

ఆద్యకళ పేరిట ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు గత కొన్నేళ్ళుగా వివిధ కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్న పురావస్తు ప్రదర్శనలు విశేష ఆదరణ పొందుతున్న విషయం తెలిసిందే! ఇటువంటి కళాఖండాలు కలిగి ఉన్న మ్యూజియంలో చాలా తక్కువ. ప్రస్తుతం ఆదివాసీ జానపద బతుకులు అంచుల మీద వేలాడుతున్నాయి. వాటి సంస్కృతి అంతరించిపోతున్నది.

వాళ్లకు మనమేమివ్వగలం..

జానపద పరిశోధకుడిగా ఆయన దశాబ్దాలుగా సేకరిస్తూ, ప్రదర్శిస్తున్న వేలాది ఆదివాసీ కళాఖండాలు, పనిముట్లు, సంగీత వాద్యాలు, లోహ ప్రతిమలు, సాంస్కృతిక చిహ్నాలు వెలకట్టలేనివి. వాటిలో ప్రతి వస్తువుకు అబ్బురపరిచే చరిత్ర ఉంది. మానవ జాతి భావి అభ్యున్నతికి, అభివృద్ధికి, పరిశోధనకు వాటి అధ్యయనం ఎంతో విలువైనది. అందుకోసం వాటి సందర్శన, సంరక్షణ మనకు అత్యావశ్యకం.

అమరుల త్యాగం తెలంగాణం
జాతి సంపదగా కాపాడాలని..

ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి సేకరించిన వీటి సంరక్షణ తన శక్తికి మించిన పని అవుతోందని, వాటి కోసం ఒక ప్రత్యేక ప్రదర్శనశాలను ఏర్పాటు చేయాలని తిరుమలరావు ఎంతో కాలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు. వాటిని అలా భద్రపరచి జాతి సంపదగా కాపాడాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రులకు, కేంద్ర మంత్రులకు తన ప్రణాళికలను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం వాటి భద్రత, ప్రదర్శన నిమిత్తం హైదరాబాద్, నాంపల్లి లోని తెలుగు విశ్వవిద్యాలయం ఆవరణలో కొన్ని గదులను కేటాయించింది. అక్కడ చాలా వస్తువులు ఎండకు ఎండి వానకు తడుస్తున్నాయి. సంగీత వాద్యాలు, గ్రామీణ గృహ, వ్యవసాయ పనిముట్లు, జానపద కథల పటాలు అందులో ఉన్నాయి. దీనికి ఆ విశ్వవిద్యాలయం ఎలాంటి డబ్బు వసూలు చేయడం లేదు. ఎండ వానల నుండి రక్షణ కోసం ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలోని కూలిపోయి శిథిలమైన ప్రొఫెసర్స్ క్వార్టర్స్‌లో రెండు గృహాలలో వాటిని ఉంచేందుకు అధికారికంగా అప్పగించారు. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించి ఒక క్వార్టర్‌ని మంజూరు చేసింది. ఆరు నెలల క్రితం ప్రస్తుత ప్రభుత్వం మరొక క్వార్టర్‌ని ఇచ్చింది.

విత్తనం పుట్టక మానదు...
నేను బయటివాడిని కాదంటూ..

అయితే ఆ నివాసాలు శిథిలావస్థలో ఉన్నందున వాటికి మరమ్మత్తులు అవసరమైంది. ప్రభుత్వం తరపున ఆ పనులు జరుగుతుండగా విద్యార్థి సంఘాలకు చెందినవారు ఆ ఇళ్ల వద్దకు వచ్చి పనులను అడ్డుకున్నారని వివిధ టీవీ ఛానల్లలో, పత్రికలలో వార్తలు వచ్చాయి. 'ప్రైవేటు వ్యక్తులకు ప్రొఫెసర్ క్వార్టర్లు కేటాయించడం కుదరదు. తక్కువ రెంటుతో లబ్ది పొందుతున్నారు' అని అభ్యంతరం చెబుతూ వారు నిర్మాణ సామాగ్రిని కూలదోసి, చిందర వందర చేశారని తెలుస్తోంది. 'తాను బయటివాడిని కాదనీ ఎంఏ, పీహెచ్‌డి ఉస్మానియాలోనే చదివి, పరిశోధించి డాక్టరేటు పట్టా పొందానని చాలా ఏళ్లుగా ప్రొఫెసర్‌గా పని చేసినవాడినే అని జయధీర్ చెప్పారు.

పలకరింపు!!
ఇందులో వ్యక్తిగత ప్రయోజనం లేదు
సేకరించిన వస్తువులన్నీ జాతి సంపదే.

## బిఆర్ఎస్ కార్యాలయంలో
# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నల్లబెల్లి (కదిలించే వార్త) జూన్ 02: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవా వేడుకలు పురస్కరించుకొని నల్లబెల్లి మండల పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి ,%దీ=ా% మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి పార్టీ శ్రేణులు మండల పార్టీ కార్యాలయం లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగుర వేయడం జరిగింది. అనంతరం పెద్ది స్వప్న మాట్లాడుతూ తెలంగాణ రావడానికి ప్రాణాలు అర్పించిన అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు వారి త్యాగాలు మరువలేనిది అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమాము లో పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ , క్లస్టర్ బాధ్యులు మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ఇన్చార్జులు, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యమకారులు , ప్రజా ప్రతినిధులు,,మాజీ ప్రజాప్రతినిధులు, యువజన సంఘ నాయకులు లతో పాటు పార్టీ శ్రేణులంతా పాల్గొని, రాష్ట్ర అవతరణ వేడుకలను విజయవంతం చేసారు.

## మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవా వేడుకలు






నల్లబెల్లి (కదిలించే వార్త) జూన్ 02: తెలంగాణ అవతరణ దినోత్సవం అనేది తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ పండుగ. మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు జరుపుకున్నారు. నల్లబెల్లి గ్రామపంచాయతీ, తాసిల్దార్ కార్యాలయలో తాసిల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నరసింహమూర్తి, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు
(ప్రతిభ పురస్కారాలు)



నల్లబెల్లి (కదిలించే వార్త) జూన్ 02: ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, కాజీపేట ఫాతిమా పాఠశాలలో జై భీమ్ విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు నిర్వహించారు. నల్లబెల్లి మండల కేంద్రాలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో 535 మార్కులు సాధించిన మహమ్మద్ ముస్కాన్ తండ్రి హైమద్ తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలంగాఅధిక మార్కులు సాధించిన విద్యార్థినీ ముస్కాన్ ను తల్లిదండ్రుల సమక్షంలో అభినందించి, పిల్లలను సన్మానించిన మామునూరు సిఐ రమేష్. పిల్లలకి ఎంతో భవిష్యత్తు ఉంది. మంచి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సన్మాన సభలో ప్రశంసించారు.

## పాపంపల్లిలో వైభవంగా అక్కమ్మ గారి విగ్రహ ప్రతిష్ట





ఆత్మకూరు (కదిలించే వార్త) జూన్ 02: ఆత్మకూరు మండల పరిధిలోని పాపంపల్లి గ్రామ పరిధిలో పాపంపల్లి ముట్టాల గ్రామ ప్రజలు సంయుక్తంగా సోమవారం అక్కమ్మ గారి విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం గోపూజ నిర్వహించి గోమాతనే ఆలయంలోకి ప్రవేశింప చేశారు. అనంతరం యాగం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించాక భక్తులందరినీ ఆలయంలోకి దర్శనానికి పంపారు. కాశీభట్ల రామకృష్ణ శర్మ ఆచార్యకత్వమున గత మూడు రోజులుగా ప్రతిష్ట ఉత్సవాలు పూజా కార్యక్రమాలు యాగములు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో ప్రతిష్ట ఉత్సవాలలో పాల్గొనడానికి తరలివచ్చారు. విగ్రహ ప్రతిష్టానంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## పేదలకు ఇంటి స్థలాలు మంజూరు కోసం సిపిఐ ధర్నా




ఆత్మకూరు (కదిలించే వార్త) జూన్ 02: ఆత్మకూరు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో చాలామంది నిరు పేదలు ఇంటి స్థలాలు లేక ఓక్కోక ఇల్లులో రెండు మూడు కుటుంబాలు ఇరుకు గదులలోఅర్థికఇబ్బందులతో జీవనము చేసుకుంటు అవస్థలు పడుచున్నారు. ఇంటినిర్మాణానికి లబ్ధిదారుల దగ్గర నగదులేక ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక, అనేకఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం జీవించడానికి అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షలురూపాయలు, కంకర ,సిమెంట్ ,ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలని సిపిఐ మండల కార్యదర్శి నేలపాల రామకృష్ణ సహాయ కార్యదర్శి శివ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికీ సచివాలయము సిబ్బంది పరిశీలన చేసి నివేశన స్థలాలు,లేని వారిని పక్కాగృహలు రానివారిని గుర్తించి ఆన్ లైన్ అర్జీలను నమోదుచేసి అర్హులందరికీ అందించాలని చేశారు. కూటమిప్రభుత్వము ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సూఫర్ సిక్స్ ఫథకాలను తక్షణమే పేదప్రజలకు ఇవ్వాలని , ఉఫాదీ హామీ పథకము పనిచేసిన కూలీలందరికీ పెండింగ్ బిల్లులు అందించాలని ఉఫాదీహమిపనిదినాలు200రోజులకుపెంచాలని డిమాండ్ చేశారు.రోజువారి కూలి రు 700 పెంచాలని, పేదప్రజలంధరికి సంక్షేమఫలాలు అందించవలసిందిగా సిపిఐ డిమాండ్ చేసింది. ఈకార్యక్రమములో మహిళా సమైక్య మండల నాయకురాలు సరస్వతి ,లలితమ్మ, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి బి రామాంజనేయులు, గోపాల్ నాయక్ , నాగరాజు నాయక్ , సీపీఐమండల నాయకులు రాముడు, ముత్యాలన్న ,నరసింహులు ,మల్లికార్జున, శివ, లక్ష్మీనారాయణ. తదితరులు పాల్గొన్నారు

# మోసం చేయడమే చంద్రబాబు నైజం

- చంద్రబాబు మోసాలపై నిరసనతో నిలదీద్దాం
- ఈనెల నాలుగో తేదీన వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేద్దాం
- ఎన్నికల హామీలు నెరవేర్చేంతవరకు ప్రభుత్వం పై పోరాటం
- వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ భాష



వేంపల్లె (కదిలించే వార్త) జూన్ 02: అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి చేజిక్కి నంతనే వాటిని వదిలేసి ప్రజలను మోసం చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నైజం అని వేంపల్లి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ భాష ను పేర్కొన్నారు. సోమవారం వేంపల్లి గండి రోడ్డులోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఈనెల 4వ తేదీన పులివెందుల పట్టణంలో చేపట్టనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను స్థానిక వైయస్ఆర్సీపీ నేతలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు మోసాలు అరాచకాలు అన్యాయాలపై తమ పార్టీ ఈనెల 4వ తేదీన పులివెందులలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఇచ్చిన హామీలను అమలు పరచకుండా ప్రజలను మభ్య పెడుతోంది అన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి సంక్షేమ పథకాలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను వెన్నుపోటు పొడిచారన్నారు. అంతేకాకుండా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు.ప్రజలను మోసం చేసిన ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రజలు పార్టీ శ్రేణులు పులివెందులలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయానికి తరలివచ్చి వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాది ఖానా కమిటీ మాజీ చైర్మన్ బిఎస్ షేక్షావలి, జిల్లా కార్యవర్గ సభ్యులు కటిక. చంద్రశేఖర్, మాజీ డైరెక్టర్ సల్మా, ఎంపీటీసీలు బ్రహ్మయ్య, హబీవుల్లా, భారతి, మణి గోపాల్ రెడ్డి, సర్పంచ్ మునేష్, వైయస్ఆర్ సీపీ నాయకులు రవి, రామచంద్రారెడ్డి, బండల సుకూర్, రమేష్ బాబు, జయ రాములు, ఆదినారాయణ, శ్రీకాంత్ రెడ్డి, ఉమర్, రాహుల్, కమతం రాజా, ముత్యాల ఆంజనేయులు, గణేష్, షామీర్, మరక ఆంజనేయులు తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం
సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు.
పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక జరిగిందని
ప్రలోభాలకు పైరవీలకి తావు ఉండదు.
దశాబ్ద కాలం తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు
అందజేసిన ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి.





పరకాల (కదిలించే వార్త) జూన్ 02: హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పరకాల నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి , టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా స్టాల్స్, ఫ్లెక్సీల రూపంలో ఏర్పాటు చేసిన వారిని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఇప్పటి వరకు నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇండ్లు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన బాధితులకు 863 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. పేదింటి సొంత కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుంది, గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు. భారత దేశంలోనే రూ.5 లక్షలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అని అన్నారు. తెలంగాణ స్ఫూర్తిని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని అభినందిస్తూ అమరులైన వారికి నివాళులర్పిస్తూ పండుగ వాతావరణం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అని పరకాల నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతుందని అన్నప్పటికీ కూడాతెలంగాణ రాష్ట్రం ఇచ్చింది తల్లి సోనియమ్మ అని, పార్లమెంటులో బిల్లు పెట్టినప్పుడు ఫామ్ హౌస్ లో పడుకున్నావారు, తెలంగాణ తెచ్చింది మేమే అని కొన్ని సంవత్సరాలు పాలిచ్చి ఇదంతా దోచుకుని దనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు అని తెలిపారు. తెలంగాణ వస్తే రైతులు బాగుపడతారని ఆశిస్తే ఐదు ఆత్మహత్యలలో దేశంలోనే మూడవ స్థానంలో బీఆర్ఎస్ పాలకులు తెలంగాణను నిలిపారు అని అన్నారు.

## వేంపల్లెలో ఘనంగా ప్రారంభమైన పవిత్రోత్సవాలు...



వేంపల్లి (కదిలించే వార్త) జూన్ 02: వేంపల్లెలోని కడప రోడ్డులో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ సంప్రోక్షణ సహిత కుంభాభిషేకం మరియు స్వామివారి పవిత్రోత్సవాలు ఆదివారం అంకురార్పణతో ఘనంగా ప్రారంభమయ్యాయని ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ అర్చకులు అచ్యుత నారాయణాచార్యుల నేతృత్వంలో ఒంటిమిట్టకు చెందిన అర్చకులు వీణా మనోజ్ కుమార్, మోహనాచార్యులు,ప్రశాంత్ , సత్యనారాయణాచార్యులు, శ్రీనివాస్ రాఘవన్,గురుచరణ్ వేద మంత్రోచ్చారణతో భగవత విజ్ఞాపనం,విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ, పుణ్యాహవచనం ,రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, సోకుంభ ఆవాహనం, అంకురార్పణ హెూమం సుదర్శన హెూమం, నారసింహ హెూమం,పవిత్ర సమర్పణ, శాత్తుమురై,లక్ష్మీ హాయగ్రీవ హెూమం,విష్ణు సహస్రనామ పారాయణం,వేద



పారాయణము, మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.ఈ ఉత్సవాలు వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు,వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు.3వ తేది మంగళవారం సాయంత్రం వేంపల్లె పట్టణ పురవీధుల్లో మంగళవాయిద్యాలతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన పూజా కార్యక్రమాలు 3రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సర్వర్ పనిచేయకపోవడంతో
# బారులు తీరిన కార్డుదారులు



వేంపల్లె (కదిలించే వార్త) జూన్ 02: వేంపల్లి మండలంలో సర్వర్ పని చేయకపోవడంతో రేషన్ కార్డు లబ్ధిదారులు రేషన్ షాపుల వద్ద బారులు తీరారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఏ రేషన్ షాపు వద్ద చూసిన రేషన్ కార్డు లబ్ధిదారులు ఎండ అని కూడా లెక్కచేయకుండా క్యూలైన్లో నిలబడ్డారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో వాహనాల ద్వారా రేషన్ బియ్యాన్ని ఇంటింటికి అందిస్తూ ఉండేది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వాహనాల ద్వారా ఎం డి యు ఆపరేటర్ల నుంచి పంపిణీ చేస్తున్న వాటిని రద్దుచేసి రేషన్ షాపుల వద్దనే కార్డు లబ్ధిదారులు రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో కార్డు లబ్ధిదారులు రేషన్ షాపుల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పేద మధ్య తరగతి ప్రజలు తమ కూలిని కూడా వదులుకొని ఇంటి దగ్గర ఉండి రేషన్ షాపుల వద్ద రేషన్ను తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే రేషన్ షాపుల వద్ద ఒకరోజు సర్వర్ బిజీగా ఉండడం, మరో రోజు సర్వర్ పనిచేయకపోవడం ఇలాంటివి జరుగుతున్నాయి. పేద మధ్యతరగతి ప్రజలు రేషన్ బియ్యానికి వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లోనే ఇంటింటి వద్దకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేసేవారని ఆపద్ధతే బాగుండేదని కార్డు లబ్ధిదారులు చెప్తున్నారు. వాహనం ఇంటి దగ్గరికి వస్తుండడంతో రేషన్ బియ్యాన్ని ఇంట్లోని ఎవరో ఒకరు వచ్చి తీసుకునే వారమని చెప్పుకొస్తున్నారు. అయితే ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని కచ్చితంగా రేషన్ షాపుల వద్దకే కార్డుదారులు వెళ్లి రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు అంటున్నారు.

## రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ
# చిత్రపటాన్ని ఉంచాలి
భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



వేంపల్లి (కదిలించే వార్త) జూన్ 02:. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఇస్తున్న సందర్భం లో రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఉండేలా చర్యలు తీసుకోవాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక భాజపా నాయకులతో కలసి తహసీల్దార్ హరినాథ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మీడియా తో మాట్లాడుతూ 2020లో కరోనా కారణంగా ఏ ఒక్కరూ పస్తులు ఉండకూడదనే ఉద్దేశం తో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఉచితంగా ప్రతిఒక్కరికి ఐదుకేజిల చొప్పున ఉచితంగా బియ్యాన్ని అందిస్తున్నారని చెప్పారు. అందుకు కృత్ఞత గా రేషన్ షాపుల్లో మోడీ చిత్రపటం ఉండేలా చూడాలని తహసీల్దార్ గారిని కోరినట్లు చెప్పారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలతో పాటు నరేంద్ర మోడీ చిత్రపటం ఉండేలా ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరడమైనది అని అన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రరెడ్డి, రంగారెడ్డి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మునగల చంద్ర, ఎర్రబోయిన రవి యాదవ్, దొంతు సంతోష్, సురేష్, మోహన్ ,ముంటిమడుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధ్యాపకనుగా ఎంపిక




వేంపల్లె (కదిలించే వార్త) జూన్ 02: ఇడుపులపాయలోని ఒంగోలు ట్రిబుల్ ఐటీ లో పనిచేస్తున్న డాక్టర్ విరూపాక్షి ప్రభాకర్ కు ఉత్తమ అధ్యాపకునిగా ఎంపికైనట్లు డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. గత ఎనిమిదేళ్ల నుంచి కెమిస్ట్రీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ఈయనకు ఈనెల 25వ తేదీన హైదరాబాదులోని వరల్డ్ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ వారు బెస్ట్ టీచర్ గా అవార్డు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ తో పాటు పరిపాలన అధికారి రవికుమార్, కెమిస్ట్రీ విభాగ అధ్యాపక బృందం, అధ్యాపకులు, విద్యార్థులు, హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## చిన్నారులను చైతన్యము పైపుందిస్తున్న నర్తన అకాడమీ అఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో చిన్నారులకు బహుమతులు ఇస్తున్న గురువు అమూల్య హరీష్..



(కదిలించే వార్త) జూన్ 02: అనంతపురం జిల్లా: స్థానిక నగరంలో ఆనాటి తరానికి మన సంప్రదాయ కూచిపూడి గొప్పతనాన్ని తెలియచేస్తూ నేటి తరానికి కూచిపూడి నృత్య మెళకువలు ఎంతో చక్కగా వేసవి శిక్షణా శిబిరం లో నేర్పిస్తూ చిన్నారులను చైతన్యము చేస్తున్న నర్తన అకాడమీ అఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ నార్తన అకాడమీ అఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ గురువు అమూల్య హరీష్, ఆధ్వర్యములో జరిగిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం అనంతపురం శారదానగర్ శృంగేరి శంకరమఠంనందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ డి.వాసంతి సాహిత్య, మాధుర్య , నేత్ర వైద్య నిపుణులు , అనంతపురము, స్. సంధ్య , ఉపాధ్యక్షులు, అవాప మహిళవిభాగం శ్వేతా వర్ధన్, ఇన్నెరవీల్ క్లబ్ ,అనంతపురం హరీష్ , ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ,అనంతపురము , సావిత్రి , ఐద్వా, అనంతపురము, మొదలి మురళీకృష్ణ , మల్లెల త్రివేది, ఇంగ్లీష్ పాలిటెక్నిక్ లెక్చరర్ , మచిలీపట్టణం, ఈ సందర్భంగా డి . వాసంతి సాహిత్య , డిప్యూటీ మేయర్



మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో సంప్రదాయ నృత్యములను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు . వేసవిలో పిల్లలకు కూచిపూడి నృత్యములో శిక్షణ ఇచ్చిన అమూల్య హరీష్ గారిని అభినందించారు . ఈ కళను ఇలాగే కొనసాగించాలని ఆమె తెలిపారు.తమ సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు . చిన్నారుల నృత్యములను తిలకించారు. అనంతరం వారికి జ్ఞాపికలు , సర్టిఫికెట్ లను బహూకరించారు సంధ్య , మాధుర్య , శ్వేతా , సావిత్రమ్మ మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి నృత్యముల వలన క్రమశిక్షణ, మెమరీ పవర్ పెరుగుతుదని తల్లితండ్రులు తప్పక పిల్లలకు నేర్పించాలన్నారు. చిన్నారుల నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమానికి నగరానికి చెందిన వ్యాఖ్యాత లంక ప్రసాద్ వ్యాఖ్యానం పలువురిని అలరించింది. పాల్గొన్న చిన్నారులు ఏ జ్ఞానకృతిక,మ్. కన్షిక, జిత్య జాన్వి,యష్విక, వైష్ణవి, సమీక్ష , నందిని, రితిక, రూపిక, కౌశిక, పుణ్య కీర్తన, చాతుర్య,సుదర్శన్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర




వరంగల్ (కదిలించే వార్త) జున్ 02: తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి ప్రజల 70 ఏండ్ల కలను సాకారం చేసిన మహానేత కేసీఆర్ పేరు ప్రతిష్టలు సూర్యచంద్రులు ఉన్నంత కాలం కలకాలం నిలిచి ఉంటాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కేసీఆర్ వంటి దార్శనికులు, వైతాళికులు, మహా నాయకులు ఎప్పుడో వందల ఏళ్లకు ఒకసారి పుడుతారని, ఉద్యమాన్ని శాంతియుతంగా ముందుకు నడిపి అనితర సాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్ లో సోమవారం జరిగిన వేడుకలలో ఎంపీ రవిచంద్ర పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ రాష్ట్రానికి పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రైతు బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి వినూత్న పథకాలు ప్రవేశపెట్టి దేశం గర్వించే విధంగా గొప్పగా అభివృద్ధి చేశారని వివరించారు. కేసీఆర్ ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మిషన్ భగీరథ పథకాన్ని "హర్ ఘర్ జల్" పేరుతో కాపీ కొట్టిందని పేర్కొన్నారు. అదేవిధంగా రైతుబంధు, బీమా పథకాలను పేర్లు మార్చి పలు



రాష్ట్రాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు లక్షల సంఖ్యలో తరలి రావడంతో అధికార పక్షం హడలెత్తిపోయిందని, అమెరికాలోని డల్లాస్ లో పార్టీ వేడుకలు జరుగుతుండడం ఆనందదాయకమని కేసీఆర్ హయాంలో మన హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెంది డల్లాస్ నగరాన్ని మరిపించేలా రూపుదాల్చిందన్నారు. బీసీ బిడ్డనైన తనను కేసీఆర్ రాజ్యసభకు రెండు సార్లు పంపడం గర్వకారణంగా ఉందని, ఇది బీఆర్ఎస్, కేసీఆర్ తో మాత్రమే సాధ్యమయిందన్నారు. ఇందుకుగాను బీసీలందరం కేసీఆర్ కు కొండంత అండగా ఉందామని ఎంపీ వద్దిరాజు అన్నారు. మనమందరం మరింత కష్టపడి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి తిరిగి తీసుకొద్దామని పార్టీ శ్రేణులకు ఎంపీ వద్దిరాజు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఫర్టిలైజర్స్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొన్న నాగూర్ల



పరకాల (కదిలించే వార్త) జున్ 02:: హనుమకొండ జిల్లా పరకాల మండల ఎరువులు, పురుగుమందులు, విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం పరకాల ఫర్టిలైజర్స్ మాజీ అధ్యక్షుడు సూర్యదేవర సదానందం అధ్యక్షతన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వర్ణ గార్డెన్ లో నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ జిల్లా అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం గావించి నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగాఎన్ని కయిన అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ శివాజీ, కోశాధికారిగా మల్లికార్జున ట్రేడర్స్ ఎర్రం లక్ష్మణ్. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను సూర్యదేవర సదానందం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శాలువాలతో సన్మానించి బొకే అందించి నూతన కమిటీ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన డీలర్ మహాశయులకి ఎల్లవేళలా రుణపడి ఉంటానని బాధ్యతాయుతంగా నాకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తానని నాతోటి వ్యాపారస్తులకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ జిల్లా కమిటీకి పరకాల అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకి వ్యాపారస్తులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 4న జరిగే "వెన్నుపోటు దినం" ర్యాలీకి భారీగా తరలిరండి

## -ఎంపీపీల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి




కూడేరు (కదిలించే వార్త) జున్ 02:ఉరవకొండలో ఈ నెల 4న వైఎస్సార్ సిపి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్త వై విశ్వేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగే వెన్నుపోటు దినం ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కూడేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతోందని, ప్రశ్నించే గొంతును అక్రమ అరెస్టులతో ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ తీరును ఎండగడుతూ ఈ వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమానికి మండలం నుంచి పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు, అనుబంధ సంఘాల నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి నేతలు మంజునాథరెడ్డి రంగారెడ్డి, వడ్డె గంగాధర్, రామాంజనేయులు ,కేశన్న రాము తదితరులు పాల్గొన్నారు

# చక్కటి చేతిరాత.. మారుస్తుంది తలరాత

## -గ్రంథాలయాధికారిణి రాధా రాణి

కూడేరు (కదిలించే వార్త) జున్ 02: చక్కటి చేతిరాత తలరాతనే మార్చేస్తుందని కూడేరు గ్రంథాలయాధికారిణి రాధా రాణి తెలిపారు. కూడేరు లోని గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు లో భాగంగా సోమవారం చేతిరాతను గుండ్రంగా ఎలా రాయాలి అనే అంశంపై పిల్లలకు అవగాహన కల్పించారు. సందర్భంగా రాధా రాణి మాట్లాడారు. చిన్నతనం నుంచి అక్షరాలను అర్థవంతంగా గుండ్రంగా రాయడం నేర్చుకోవాలని పిల్లలకు సూచించారు. అక్షరాలు ఎంత అర్థవంతంగా ఉంటే పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి అక్షరాలు గుండ్రంగా రాయడానికి రోజు సాధన చేయాలని పిల్లలకు ఆమె సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ఆరుద్ర పిల్లలు పాల్గొన్నారు.



# డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన సత్యవేడు జనసేన నాయకులు



వరదయ్యపాలెం (కదిలించే వార్త) జున్ 02: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం జనసేన నాయకులు ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్త కళాకారుల చైర్మన్ గా విజయవాడ లేపాక్షి భవనం నందు ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ గారిని విజయవాడ లేపాక్షి భవనం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సత్యవేడు నియోజకవర్గం జనసేన నాయకులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి తడ, శ్రీనివాసులు, పసుపులేటి, విజయ్ కుమార్, బాలమురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు భారత ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి

## బిజెపి నాయకుడు మేఘనాథ్



పరకాల (కదిలించే వార్త) జున్ 02: కాశ్మీర్ పహేల్గాం ఉగ్రదాడికి బదులుగా భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పట్ల పాకిస్తాన్ ఐఎస్ఐ గొంతుకలా మారి. భారతదేశ ప్రతిష్ట దెబ్బతినేలా, భారత సైన్యం యొక్క ఆత్మగౌరవం దెబ్బతినేలా మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు భారత ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాహుల్ గాంధీ మొదలుకొని రేవంత్ రెడ్డి వరకు మాట్లాడుతున్న నాయకులను సూటిగా ఒకటే ప్రశ్నిస్తున్నాం..! ఆపరేషన్ సింధూర్ సైనిక చర్యలో,చావు దెబ్బ తిన్న పాకిస్తానే ఏనాడు భారత విమానాల్ని కూల్చాము అని చెప్పట్లేదు. రుజువులు చూపించట్లేదు. మరి మీరెందుకు ఎన్ని విమానాలు కూలిపోయాయి అని అడుగుతున్నారు? మీరు ఎన్ని విమానాలు కూలిపోయాయి అని అడగడానికి బదులుగా..!ఎంతమంది తీవ్రవాదులను మట్టుపెట్టారు? తీవ్రవాదులకు ఎంత నష్టం కలిగించారు? అని ప్రశ్నిస్తే భారత ప్రజలు సంతోషించేవారు. ట్రంప్ చెబితే యుద్ధం ఆపారు అంటూ పైశాచిక ఆనందం పొందుతున్న కాంగ్రెస్ నాయకులారా..! భారతదేశ సార్వభౌమ అధికారంలో భారత ప్రజల రక్షణ కోసం తీసుకునే ఏ చర్యల్లో కూడా మూడో దేశం మధ్యవర్తిత్వాన్ని భారతదేశం, అందులో ప్రధాని నరేంద్ర మోడీ, ఏ రోజు అంగీకరించరు అనే విషయం దేశ ప్రజలందరికీ తెలుసు. ఆపరేషన్ సింధూర్ అనేది అనేక రూపాల్లో చేపట్టిన ఒక ఆపరేషన్.అందులో సైనిక చర్య అనేది ఒక భాగం.ఆ సైనిక చర్య మన వైపు అతి తక్కువ ప్రాణ నష్టంతో శత్రువు చావు దెబ్బ తీసిన సైనిక చర్య యొక్క లక్ష్యాన్ని చేరుకున్న తర్వాత కూడా కొనసాగించాలనడం దేశాన్ని బలవంతంగా యుద్ధంలోకి నెట్టడమే.నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక ప్రపంచ ఆర్థిక శక్తులలో పదవ స్థానంలో ఉన్న భారతదేశాన్ని అతివేగంగా 5వ స్థానానికి తీసుకురావడం, 5వ స్థానం నుండి 4వ స్థానానికి ఎగబాకుతున్న తరుణంలో ఇలాంటి దురదృష్టకర సంఘటన జరగడం దానికి ప్రతీకారం తీర్చుకోవడం జరిగింది. అంతేగాని దేశంపై బలవంతంగా యుద్ధాన్ని రుద్ది దేశ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేయడం ఏ భారత ప్రజలు కోరుకోరు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగిసిపోలేదు అది వివిధ రూపాల్లో ఇంకా కొనసాగుతుంది. అని ప్రభుత్వం, సైన్యం ప్రకటిస్తున్నా కూడా దేశాన్ని, సైన్యాన్ని కించపరిచేలా మాట్లాడుతున్న కాంగ్రెస్ కుంచితబుద్ధిని ప్రజలంతా గమనిస్తున్నారని విషయం గుర్తుంచుకోవాలి. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో ముంబై తాజ్ హోటల్ పై దాడి,పార్లమెంటుపై దాడి, హైదరాబాద్ బాంబు పేలుళ్లు ,ముంబై బాంబు పేలుళ్లు ఇలా అనేక సంఘటనలో వందలాదిమంది ప్రాణాలు కోల్పోయిన కూడా పాకిస్తాన్ తో శాంతి చర్చలు ఐక్యరాజ్యసమితికి ఫిర్యాదు అంటూ భారత ప్రజల ప్రాణాలకు విలువ ఇవ్వని కాంగ్రెస్ నాయకులు, ఏ రోజు కూడా ప్రతీకారంగా బదులు ఇవ్వని కాంగ్రెస్ నాయకులు. నేడు మోడీ ప్రధాని అయిన తర్వాత జరిగిన మూడు ఉగ్రదాడులకు ప్రతీకారంగా సర్జికల్ స్ట్రైక్ ఎయిర్ స్ట్రైక్ ఆపరేషన్ సింధూర్ అంటూ పాకిస్తాన్ దేశంలోకి వెళ్లి సైనిక చర్య చేపట్టి భారత సైనిక సత్తాను భారత ఆయుధ సత్తాను పాకిస్తాన్ కే కాక, ప్రపంచానికి చూపిస్తే ఈరోజు కాంగ్రెస్ నాయకులు గతంలో పాకిస్తాన్ పై యుద్ధంలో 3900 మంది భారత సైనికుల ప్రాణాలను అర్పించి,56 మంది భారత సైన్యం బందీలుగా చిక్కి 93,000 మంది పాకిస్తాన్ సైనికులను బంధిస్తే ఎలాంటి షరతులు లేకుండా 93 వేల మంది పాకిస్తాన్ సైనికులను పాకిస్థాన్కు అప్పజెప్పి,కనీసం పాకిస్తాన్లో బందీలుగా ఉన్న మన 56 మంది సైనికులను కూడా విడిపించుకోలేని ఇందిరాగాంధీ గురించి గొప్పలు చెబుతూ మాట్లాడుతూ తమ దేశద్రోహ నైజాన్ని మళ్లీ ఒకసారి దేశ ప్రజల ముందు బయట పెడుతున్నారు తప్ప సాధించేది ఏమీ లేదనే విషయం గుర్తుంచుకోవాలి. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు దేశద్రోహ దేశ వ్యతిరేక ప్రకటనలు మాని, దేశానికి అండగా నిలబడేలా మాట్లాడితేనే ప్రజలు గుర్తిస్తారనే విషయం వహించాలని తెలియజేస్తున్నాం.

# ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ ప్రణాళిక ప్రచారణ




పులివెందుల (కదిలించే వార్త) జున్ 02: పులివెందుల డివిజన్ పులివెందుల మండలంలోని యర్రబెల్లి,యరబల్లి తాండ,నలపు రెడ్డి పల్లి,మల్లి కార్జునపురం,ఈ కొత్తపల్లి,గ్రామంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ ప్రణాళిక గ్రామసభలు, ర్యాలీలు,సన్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఆర్ ఎస్ కె సిబ్బంది రైతులు సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది అరటి రైతులకు అరటిలో చేసే విధానాలపైన క్లుప్తంగా వివరించడం జరిగింది. పి ఎం డియస్ (నవ ధన్యలు ) వేయడం వలన వచ్చే లాభాల గురించి ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడిన తగ్గించి అతనికి ఆదాయాన్ని పొందవచ్చు అని కూడా తెలియజేయడమైనది కెమికల్ వాడుతున్న ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలని చెప్పడంజరిగింది. ప్రకృతి వ్యవసాయ నినాదాలతో ఊరేగింపు ర్యాలీలు చేయించడం ఆదర్శవంతంగా ఉన్న రైతులకు సన్మానాలు చేయడం అరటి పెట్టే ప్రతి రైతు కూడా పలుపంటల ఆచరించాలని లాభాల గురించి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ యామిని లత,ఐసిఆర్పిలు లక్ష్మీదేవి,జయ లత, ముని లక్ష్మి,సీడీఐ సుబహన్ బీ, మాస్టర్ ట్రై నర్ పాల్గొనడం జరిగింది

# ఎన్నికల హామీలను నెరవేర్చక పోగా, ఉన్న పథకాలకు తూట్లు

## వెన్నుపోటు పోస్టర్లను ఆవిష్కరించిన వైకాపా నాయకులు



సింహాద్రిపురం (కదిలించే వార్త) జున్ 02: వెన్నుపోటు,మోసాలకు, అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబుఅని, ఎన్నికల హామీలను నెరవేర్చక పోగా, ఉన్న పథకాలకు తూట్లు పొడుస్తున్నారని, ఈనెల జూన్ 4వ తారీఖు నిర్వహించబోవు వెన్నుపోటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింహాద్రిపురం మండల వైకాపా నాయకులు పోస్టర్లను ఆవిష్కరిస్తూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం సింహాద్రిపురం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో జూన్ 4 వ తేదీన వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ కి సంబందించిన పోస్టర్ ని విడిదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వై. యస్. ఆర్. సి. పి నాయకులు వి. రామమోహన్ రెడ్డి,బి ఎన్ బ్రహ్మానంద రెడ్డి, సి. కిషోర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, చెన్నకేశవ రెడ్డి, సి. భాస్కర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, జయ చంద్ర రెడ్డి, శివా రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, ఏ భాస్కర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, అలాగే ముస్లిం మైనారిటీ నాయకులు ఎం ఏ బషీర్, హాజవలి, బిలాల్, గౌస్ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు

# యోగాలో ప్రాణాయామం ఎంతో ప్రాముఖ్యత

## మున్సిపల్ కమిషనర్ డి రాముడు



పులివెందుల (కదిలించే వార్త) జున్ 02:11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా మున్సిపల్ కమిషనర్ డి రాముడు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం సోమవారం భూ నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం లో యోగా గురువు వెంకట రామిరెడ్డి యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి మనసు ప్రశాంతత శరీర ధృడత్వం పై యోగా ప్రభావం మరియు ప్రయోజనాలు గురించి తెలియజేసి పలు యోగా ఆసనాలు వేయించడమైనది. అనంతరం వారు మాట్లాడుతూ శరీరానికి ప్రాణం పోసేది శ్వాస. శ్వాస ఆగిపోతే జీవితం ఆగిపోయినట్టే. అందుకే రోజువారీ దినచర్యలో శ్వాసను నియంత్రించడం చాలా అవసరమని యోగ చెబుతోంది. సంస్కృతంలో, "ప్రాణ" అంటే ప్రాణశక్తి లేదా శక్తి, " యమ" అంటే నియంత్రణ. యోగాలో ప్రాణాయామం ఎంతో ప్రాముఖ్యత కలిగింది. ఆయువును పొడిగించే ఆసనాన్నే ప్రాణాయామం అని చెప్తారు. మనస్సును నియంత్రించడానికి అనుసరించే అత్యంత ముఖ్యమైన పద్ధతుల్లో ఇది ఒకటి. మనిషి ఎక్కువ కాలం జీవించడానికి ప్రాణాయామం సహాయపడుతుంది. ప్రాణాయామం లేదా శ్వాస నియంత్రణ, అనేక శారీరక, మానసిక ప్రయోజనాలను అందిస్తుంది. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది, ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. మొత్తం ఆరోగ్యాన్ని సంరక్షిస్తుందని సూచించారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జూన్ 4న వెన్నుపోటు దినం ను విజయవంతం చేద్దాం

## వెన్నుపోటు దినం పోస్టర్లు ఆవిష్కరించిన వైఎస్ మనోహర్ రెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) జున్ 02: పులివెందుల పట్టణంలోని మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణంలో సోమవారం పులివెందుల మున్సిపాలిటీవైసిపి నాయకు లు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ కోడి రమణ, మాజీ డైరెక్టర్ అంబక పల్లె నారాయణస్వామి, గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి,గజ్జల ఆదినారాయణ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్, సుంకుర రవికుమార్, విజయ్ కుమార్ ప్రేమ్ చంద్ రెడ్డి, నవీన్ అరుణ్ ఈశ్వరయ్య, బాబు, సలీం ,ప్రదీప్ రెడ్డి,ల లతో కలిసి జూన్ 4వ తారీఖు నిర్వహించబోయే వెన్నుపోటు దినం పోస్టర్లను పులివెందుల మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ నాలుగో తేదీ పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిర్వహించబోవు వెన్నుపోటు దినం కార్యక్రమంలో ప్రతి ఒక్క వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రజ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కారణం గా ప్రజలను మోసం చేసి సూపర్ సిక్స్ అంటూ ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా తుంగ లో తొక్కిన కారణంగా వెన్నుపోటు దినంగా నిరసిస్తూ, జూన్ నాలుగవ తేదీన జరగబోవు కార్య క్రమానికి ప్రజలునాయకులు, కార్యకర్తలు ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ రెడ్డి, లక్ష్మీ ప్రసన్న ,లక్ష్మీ భార్గవి, కాంతమ్మ, అరకట వేముల సుజాత, షాహిదా,సోపాల వీర, నగిరిగుట్ట నాగరాజు, కనక, ఆంజనేయులు, రాజేష్, శ్రీరాములు, రాఘవేంద్రారెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితర వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ

## పోస్టర్లను ఆవిష్కరించిన వేముల మండల వైకాపా నాయకులు



వేముల (కదిలించే వార్త) జున్ 02: వేముల మండల పరిధిలోని స్థానిక వేముల గ్రామంలో సోమవారం ఏర్పాటుచేసిన జూన్ 4న వెన్నుపోటు దినం పోస్టర్ ను వేముల మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ నాగేళ్ళ సాంబశివారెడ్డి వైకాపా నాయకుల ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రజలకు సేవ చేయడం కోసం ఆయన నాయకత్వాన్ని బలపరచడం కోసం ఆయన ద్వారా ప్రజల సంక్షేమని కాపాడడం కోసం మనమందరం కృషి చేయాలని నాగేళ్ల సాంబశివరెడ్డి పిలుపునిచ్చారు. పులివెందులలో జూన్ 4వ తేదీ వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టనున్న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం పై మండల వైసిపి నాయకులు కార్యకర్తలతో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి సమావేశం నిర్వహించారు. అనంతరం వెన్నుపోటు దినం పోస్టర్ ను జెడ్పిటిసి కోకాటం వెంకట బయపురెడ్డి, మండల అధ్యక్షుడు చల్లా వెంకటనారాయణ, మండల నాయకుడు హేమాద్రి,కో ఆప్షన్ నెంబర్ మండి మాఫిర, పులివెందుల నియోజవర్గం వైఎస్ఆర్సిపి వికలాంగుల అధ్యక్షుడు చాగలేటిభాస్కర, వైయస్సార్సీపి మండల ఉపాధ్యక్షులు నరుబోయిన గంగాధర, శివ శంకర్ రెడ్డి, సర్పంచ్ నాగప్ప, నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరిస్తూ వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా వేల్పుల గ్రామంలో అవగాహన కార్యక్రమం

## సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



వేముల (కదిలించే వార్త) జున్ 02: వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేల్పుల లో మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా వేల్పుల గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు దోమకాటు వల్ల కలిగే వ్యాధులు ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, గురించి వివరించబడింది. దోమల వృద్ధిని అరికట్టే విధానాలు, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచడం, నీటి నిల్వలను తొలగించడం, దోమకాటు గురి కాకుండ దోమతెరాలు వాడటం వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించడ మైనది ప్రత్యేకంగా గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు ఈ వ్యాధులకు గురికాకుండా వారి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమేష్, సి.హెచ్.ఓ. వీణా కుమారి, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాసులు, నాగేశ్వరి, ఆశా కార్యకర్తలు శాంతి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# 2006బి2007 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



లింగాల (కదిలించే వార్త) జున్ 02:2006బి2007 బృందం వారు లింగాల మండలం బోనాల గ్రామంలోని పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగాఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం,వారిచే మొక్కలను నాటించడం,పూర్వ స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకోవడం,ఆ తదుపరి విలువలతో కూడిన జీవితం, కుటుంబబాధ్యతలు,నైతికత్వం,పిల్లల పెంపకం అనే అంశాలపట్ల మాట్లాడుకోవడం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషయ్య, శ్రీరామిరెడ్డి, ఆదిలక్ష్మి, శ్రీహరి, మాధసూదన రెడ్డీ, నాగారవీంద్రారెడ్డి మరియు విద్యార్థులు ఆదిత్య శర్మ, ప్రవీణ్, రవి, రాఘవేంద్ర, ఓబులేసు, ఆనంద్,గోపాల్ మమత, గౌతమీ,నాగలక్ష్మి, వసుంధర, రాణి, స్రవంతి, సుచిత్ర తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై పోలీసుల అవగాహన... వాహనాల తనిఖీ

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో విజిబుల్ పోలీసింగ్





అనంతపురం,(కదిలించే వార్త) జున్ 02:జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై పోలీసులు వాహనచోదకులకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ ధరింపు ఆవశ్యకత పై చైతన్యం చేయడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. ఓవర్ లోడింగ్, ట్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్ , సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని... రోడ్డు సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.

## పిటిషనర్లు సంతృప్తి పొందేలా ప్రజా ఫిర్యాదులకు చట్టపరిధిలో పరిష్కారం చూపండి

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సెల్ సిస్టం) కార్యక్రమానికి 103 వినతులు



అనంతపురం,(కదిలించే వార్త) జున్ 02: వివిధ సమస్యలు, బాధలతో వచ్చే పిటీషనర్లు సంతృప్తి పొందేలా ప్రజా ఫిర్యాదులకు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సెల్ సిస్టం) కార్యక్రమానికి 103 వినతులు వచ్చాయి. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుంచి ఎస్పీ పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడారు. ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, ఆర్థిక పరమైన సమస్యలు, తదితర విషయాలపై పిటీషన్లు వచ్చాయి. ఈకార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన సి.ఐ చిన్న గౌస్ దంపతులను ఘనంగా సత్కరించిన అనంతపురం జిల్లా ఎస్పీ



అనంతపురం, (కదిలించే వార్త) జున్ 02: పోలీసుశాఖకు సుమారు మూడున్నర దశాబ్దాల సేవలందించి పదవీ విరమణ పొందిన సి.ఐ చిన్నగౌస్ ను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఘనంగా సత్కరించారు. మే నెల 31 వ తేదీన ఉరవకొండ రూరల్ సి.ఐ గా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ చేశారు. ఈనేపథ్యంలో... సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో సి.ఐ దంపతులకు ఎస్పీ సన్మానం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ఏ ఉద్యోగి అయినా పదవీ విరమణ పొందడం సహజమన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలులోకెల్లా పోలీసుశాఖ కీలకమైందన్నారు. ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండి వారి సాధకబాధకాల్లో మమేకమై సేవలందించే అవకాశం పోలీసుశాఖలోనే అధికంగా ఉంటుందన్నారు. సుమారు మూడున్నర నుండీ నాలుగు దశాబ్దాలు సమాజం కోసం అహర్నిశలు కష్టించి పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది జీవితాలు సార్థకమన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు పవన్ కుమార్, బాబు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ పాల్గొన్నారు.

## పట్టపగలే సెల్‌ఫోన్ దొంగతనంతో కలకలం మండలంలో భద్రతపై ప్రశ్నార్థకం



లింగాల (కదిలించే వార్త) జున్ 02: లింగాల మండలంలోని లోపట్నూతల గ్రామంలో సోమవారం ఉదయం 11:40 నిమిషాలకు చోటుచేసుకున్న సెల్‌ఫోన్ దొంగతన సంఘటన మండలాన్ని ఒక్కసారిగా కుదిపేసింది. పగటి పూట చిన్నారి చేతిలో నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పరారైన దొంగతనంతో ప్రజల్లో భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అందిన వివరాల ప్రకారం, పట్నూతల గ్రామానికి చెందిన నారే సునీత (28) కులం తొగట తన కుమార్తె నైనిక (9) తో కలసి గ్రామంలోని పోస్టాఫీస్‌లో పని ముగించుకొని ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా, ఫోన్‌ను పాప చేతిలో ఇచ్చింది. అదే సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి పాప చేతిలో ఉన్న మొబైల్‌ను ఆకస్మాత్తుగా లాక్కొని సమీపంలోని కొండల వైపు పరుగులు తీసాడు. సునీత గట్టిగా అరవడంతో స్థానికులు స్పందించి ఆ దొంగను వెంబడించినా, అతడు గుట్టల మధ్యలో కనిపించకుండా పారిపోయాడు. ఎంత వెతికినా అతడి ఆచూకీ లభించలేదు. అనంతరం బాధితురాలు లింగాల పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల అలసత్వం భద్రతపై ప్రజల్లో ఆందోళన ఈ సంఘటన లింగాల మండలంలో భద్రతా పరిస్థితులపై అనేక ప్రశ్నలను రేపుతోంది. పగటి పూటే ఇలాటి దొంగతనాలు జరగడమేనంటే, పోలీసులు ప్రజలపై పర్యవేక్షణ నిర్వహించడంలో తీవ్రంగా విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



గత కొద్దికాలంగా రాత్రి గస్తీలు, సడెన్ చెక్కింగులు నిర్వహించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో దొంగతనాలకు పాల్పడే దుండగుల్లో భయం లేకుండా పోయిందని, పోలీసులు కనిపించకుండా పోతే క్రైమ్ చేసే ఆలోచనలకు ఆస్కారం ఎక్కువవుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. మరోవైపు, రాత్రి వేళల్లో బహిరంగ ప్రదేశాల్లో యువకులు మద్యం సేవించి గొడవలకు దిగుతున్న ఘటనలు తరచూ జరుగుతున్నాయి. పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెంచాల్సిన అవసరం ఎంతయినా వుంది ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలి. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి గస్తీలు, నిఘా చర్యలు, కఠిన చర్యలు తక్షణమే చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అట్టహాసంగా పద్మశాలి డైరెక్టర్ పోతుల నరసింహులు జన్మదిన వేడుకలు

అర్బన్ టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి, టిడిపి నాయకులు



అనంతపురం అర్బన్,(కదిలించే వార్త) జున్ 02: పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు పుట్టినరోజు సందర్భంగా అర్బన్ టీడీపీ కార్యాలయం నందు టిడిపి నాయకుల సమక్షంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీకి వీర విధేయుడుగా ఉన్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు పోతుల లక్ష్మీనరసింహులు ఎదగాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకాంక్షించారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పోతుల నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు.

## బహుగ్రంథ రచయిత రమేష్ నారాయణ : పుస్తకావిష్కరణలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రశంస



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జున్ 02: విభిన్న అంశాలపై ప్రతిభావంతమైన రచనలు చేసిన విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణ బహు గ్రంథ రచయిత అని అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ప్రశంసించారు. విద్యావేత్త, రచయిత, అనువాదకులు, సామాజికవేత్తగా ఆయన బహుముఖ సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. మహమ్మద్ ప్రవక్త జీవితం గురించి డా. రమేష్ నారాయణ రచించిన పుస్తకాన్ని సోమవారం రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె ఎం షకీల్ షఫీతో కలిసి దగ్గుపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన కీర్తి గడించారని పేర్కొన్నారు. విద్య, సాహిత్య, సామాజిక, సాంస్కృతిక, చారిత్రక రంగాలపై రమేష్ నారాయణకు లోతైన అవగాహన ఉందన్నారు. 75 సంవత్సరాల వయసులో కూడా నిత్య చైతన్యశీలిగా సామాజిక బాధ్యతను నెరవేరుస్తుండటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, మాతృభాషా గిడుగు పురస్కారం, ఏపీ సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారని వివరించారు. జంతు శాస్త్రంలో పరిశోధన చేసి, శ్రీ సాయిబాబా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ గా సుదీర్ఘ సేవలందించారని గుర్తు చేశారు. వైజ్ఞానిక సామాజిక శాస్త్రాలు, సాహిత్య విమర్శ గ్రంథాలు, తాత్విక గ్రంథాలు, జానపద వాఙ్మయం, ఆధునిక తెలుగు కావ్యాల అనువాదం, అనేక ఆంగ్ల అనువాదాలు, పాపులర్ సైన్స్ వ్యాసాలు, ఆకాశవాణి ప్రసంగాలు, అనంత జానపద గేయాల ఆంగ్లం వాదం వంటి రచనలు రమేష్ నారాయణ ప్రతిభకు నిదర్శనమన్నారు. పలు సాహిత్య సాంస్కృతిక సామాజిక చారిత్రక సంస్థలతో సుదీర్ఘ అనుబంధం కలిగిన రమేష్ నారాయణ శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ మాజీ సభ్యులు కె ఎం సఫీవుల్లా, పలువురు ముతవల్లిలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.


# వచ్చే రంజాన్ నుంచి..ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ఇస్తాం

మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అశోక్ నగర్ లో 65లక్షలతో మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ముతవల్లులు, మత పెద్దలు

ముస్లింలకు ఏ అవసరం ఉన్నా నేను ముందుంటా..ఎమ్మెల్యే దగ్గుపాటి











అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జున్ 02: వచ్చే రంజాన్ నుంచి ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం రంజాన్ తోఫా అందిస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని అశోక్ నగర్ లో 65 లక్షలతో నిర్మించిన మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ను ఆయన ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులతో కలిసి ప్రారంభించారు. షకీల్ షఫీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మసీదు కె.ఎం సఫివుల్లా వివిధ రాష్ట్రాల నుంచి ముతవల్లులు, మత పెద్దలు, ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఏడు నెలల క్రితం ఇదే మసీదుకు తానే భూమి పూజ చేశానని ఇప్పుడు ఆ మసీదు ప్రారంభోత్సవం కూడా తన చేతుల మీదుగా జరగడం ఆనందంగా ఉందన్నారు. ఇంతమంది మతపెద్దలు ముతవల్లుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతినిత్యం ముస్లిం, మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న షకిల్ షఫీ ఈ కార్యక్రమానికి తనను ప్రత్యేక ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక హజ్ యాత్ర, దుల్హన్ పథకం, షాదీఖానాలకు సహకారం అందిస్తోందన్నారు. నగరంలో మొత్తం 125 మసీదులు ఉన్నాయని అక్కడ ఏమైనా మరమ్మతులు, మౌళిక సదుపాయాల కోసం నిధులు వచ్చేలా తన వంతుగా సహకరిస్తానన్నారు. కబరస్థాన్ లో కోటి రూపాయలతో కాంపౌండ్ వాల్, స్ట్రీట్ లైట్లకు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నగరంలో ముస్లిం సోదరులకు ఏ ఇబ్బంది ఉన్నా.. తాను ముందు ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. మరోవైపు కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఈ ఏడాది కాలంలోని అనేక అంశాల్లో సానుకూలంగా స్పందించిందన్నారు. ముస్లింల సంక్షేమానికి, భద్రతకు ఈ ప్రభుత్వం అండగా ఉందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు ఏపీ ఈ విషయంలో రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. షకిల్ షఫీ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం మైనార్టీలకు వ్యతిరేకమంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. కోటి రూపాయలతో కబరస్తాన్ నిర్మాణ పనులు చేపట్టారంటే..ఈ ప్రభుత్వం ఎంత అండగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇలాంటి విమర్శలను తిప్పికొడుతూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి వైపు కలసి నడుద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## ఉపాధి హామీ పనుల్లో లక్ష్యానికి అనుగుణంగా పురోగతి తీసుకురావాలి

నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పెన్షన్లు, పీడీఎస్, విత్తనాల పంపిణీ, యోగాంధ్రపై దృష్టి పెట్టాలి

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, (కదిలించే వార్త) జున్ 02: ఉపాధి హామీ పనుల్లో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు పురోగతి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఉపాధి హామీ పథకం, యోగాంధ్ర, తదితర అంశాలపై డ్వామా పిడి, ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీఎం, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లు, బీటీ రోడ్లు, సిసి డ్రైన్స్ నిర్మాణాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాల్లో పురోగతి తక్కువగా ఉందని, పెండింగ్ పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద పశువుల తొట్టెలు, పల్లె వనాలు, చెత్త కలెక్షన్ టబ్స్, లేబర్ బడ్జెట్, డైలీ లేబర్ టర్నవుట్, 90 డేస్ హౌసింగ్, ఫారంపాండ్స్, పల్లె పుష్కరిణి, మినీ అమృత్ సరోవర్, రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జల్ సంచాయ్ జన్ భాగీదరి, తదితర అంశాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా పనుల్లో పెండింగ్ ఉన్న మండలాల్లో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఉపాధి పనులపై సమీక్ష నిర్వహించాలన్నారు. ఫారంపాండ్స్, మినీ అమృత్ సరోవర్ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఆయా మండలాల్లో తాగునీటి పథకాలకు సంబంధించి రోజువారిగా రిపోర్ట్ అందించాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈని ఆదేశించారు. ఆయా మండలాల్లో డ్రింకింగ్ వాటర్ స్కీములు, సిపిడబ్ల్యూ స్కీములు, బోర్ వెల్స్, సత్యసాయి స్కీము, ఇతర పథకాలు పనిచేస్తున్నాయా, మరమ్మత్తులు చేస్తున్నారా, తదితర వాటికి సంబంధించి రోజువారీగా మానిటర్ చేసి ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు నివేదిక అందజేయాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పెన్షన్ల పంపిణీ, ప్రజా పంపిణీ వ్యవస్థ, విత్తనాల పంపిణీ, యోగాంధ్రపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ పూర్తిస్థాయిలో చేయాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎఫ్.పి షాపుల నుంచి 65 సంవత్సరాలుపైబడిన వారికి, వికలాంగులకు, మంచానికి పరిమితమైన వారికి ముందుగా ఇంటింటికి వెళ్లి రేషన్ సరఫరా చేయాలని, ఈ విషయమై మానిటర్ చేయాలన్నారు. రైతు సేవ కేంద్రాలలో విత్తనాలు, ఎరువులు సరిపడా వచ్చాయా, రైతుల రిజిస్ట్రేషన్ చేసుకుని సరిపడా ఇస్తున్నారా అనేది మానిటర్ చేయాలని, యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ పై కూడా ఈ వారంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలన్నారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ కి సంబంధించి రోజు లక్ష రిజిస్ట్రేషన్స్ చేయించాలని లక్ష్యం కేటాయించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి కేటాయించిన లక్ష్యాన్ని రోజు పూర్తి చేయాలన్నారు. ఇంటింటికి వెళ్లి యోగా చేయాలని అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ యోగా చేసేలా చూడాలన్నారు. మండల స్థాయిలో యోగాంధ్ర కాంపిటీషన్స్ నాలుగు రోజులపాటు నిర్వహించాలని, కాంపిటీషన్స్ పెద్ద స్థాయిలో నిర్వహించి యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. మండల వారీగా అన్ని కేటగిరీలలో కాంపిటీషన్స్ చేశారా లేదా అనేది చూడాలని, షెడ్యూల్స్ ఏర్పాటు చేసుకుని కాంపిటీషన్స్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీమ్ భాష, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, డా. ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## అనంతపురము ను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి : కలెక్టర్





అనంతపురం, (కదిలించే వార్త) జున్ 02: అనంతపురము ను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి .ఐఏఎస్ సంబంధిత అధికారులకు పిలుపునిచ్చారు. గుత్తి లో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే లో టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమానికి సంబందించిన కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు . అనంతరం మాట్లాడుతూ జిల్లాలో టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం జూన్ రెండో తేదీన ప్రారంభం అయిందని తెలియపరిచారు . ఇంటెన్సిఫీడ్ టీబీ ప్రచారానికి , పంచాయతీరాజ్, డి ఆర్ డి ఎ పి డి ,మెప్మా పీడీ వంటి అన్ని ఇతర విభాగ అధికారులు ఈ జాతీయ ప్రాధాన్యత చొరవతో చురుకుగా పాల్గొని సమర్ధవంతగా అమలుచేయాలి అన్నారు . కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ,జిల్లా వైద్యశాఖఅధికారి డాక్టర్ ఈ బి దేవి, జిల్లా లెప్రసి ఎయిడ్స్,టీబీ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్, ఇతర శాఖ ల జిల్లా అధికారులు , టీబీ సహాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను జిల్లా అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, (కదిలించే వార్త) జున్ 02: పిజిఆర్ఎస్ అర్జీలను జిల్లా అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించాలని మండల తహసీల్దార్ లకు తెలియజేయడం జరిగిందని, క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీలను వ్యక్తిగతంగా తనిఖీ చేయని వారికి సోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. జిల్లా అధికారులు కూడా పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించేలా చూడాలని, ఈ విషయమై వారికి తెలియజేయాలన్నారు. కలెక్టరేట్లో కూడా పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించిన కొన్ని రెవెన్యూ సమస్యలు వస్తున్నాయని, ఇందుకు ల్యాండ్ రిఫార్మ్స్ సీనియర్ అసిస్టెంట్ ని ఇన్చార్జిగా నియమించగా, సమస్యలు పరిష్కరించేందుకు తగినవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, సిపిఓ అశోక్ కుమార్, డిటిసి వీర్రాజు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచండి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.



గుత్తి, (కదిలించే వార్త) జున్ 02: ఆర్టీసీ బస్టాండు మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆర్టీసీ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్. ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్టాండు, డిపో పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ,ఆర్టీసీ బస్టాండు మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతిరోజు ఉదయం తోపాటు మధ్యాహ్నం మూడున్నర గంటల నుంచి నాలుగున్నర గంటల వరకు ఆర్టీసీ అధికారులు దగ్గర ఉండి పారిశుద్ధ కార్యక్రమాలను సంబంధిత సిబ్బందితో నిర్వహింపజేయాలన్నారు. బస్టాండ్ లోని బస్సుల రాకపోకలకు సంబంధించిన కాల నిర్ణయపట్టిక బోర్డును,మరుగుదొడ్లను పరిశీలించారు. బస్టాండు పాతబడి పోయిందని సదరు బస్టాండ్ ను పడగొట్టి నూతన బస్టాండ్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరించారు. నూతన బస్టాండ్ నిర్మాణం జరిగే వరకు బస్టాండ్ ను ఎల్లవేళలా ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్వహించాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా డస్ట్ బిన్లలోనే చెత్తను వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాత డస్ట్ బిన్ల స్థానంలో నూతన డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలన్నారు.



బస్సుల రాకపోకలపై ఎప్పటికప్పుడు అనౌన్స్మెంట్ ద్వారా ప్రయాణికులకు తెలియజేయాలన్నారు. బస్టాండ్ లోని దుకాణదారులు తమ దుకాణాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డిపో లోకి వెళ్లి డిపో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్,స్థానిక తహసిల్దార్ ఓబులేసు,అనంతపురం, గుంతకల్ డిపో మేనేజర్లు నాగభూపాల్, గంగాధర్ ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేంద్రబాబు, ఆర్టీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.

పోలీసు అధికారులను ఆదేశించిన, జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్..



రాయచోటి, (కదిలించే వార్త) జున్ 02: అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ సోమవారం ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపించాలని, ఎస్పీ గారు పోలీసు అధికారులను ఆదేశించారు. రాయచోటి టౌన్ నుండి వికలాంగురాలు కాత్యాయని. తన సమస్య చెప్పుకునేందుకు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్పీ ఆమె వద్దకే వెళ్లి సమస్య విన్నారు. ఆమె ఇచ్చిన పిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ చట్ట పరిధిలో ఆమె సమస్యను పరిష్కరించాలని రాయచోటి అర్బన్ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.




సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని, జిల్లా ఎస్పీ శ్రీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ తెలిపారు.

## వేసవిలో చేతులపై టాన్ పేరుకుందా.. రంగుని మెరుగుపరిచేందుకు ఈ సింపుల్ టిప్స్ ట్రై చేయండి..




వేసవిలో ముఖాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ఎంత ముఖ్యమో, చేతులను జాగ్రత్తగా చూసుకోవడం కూడా అంతే ముఖ్యం. అటువంటి పరిస్థితిలో చేతులపై టాన్ ను తొలగించడానికి ఇంట్లో ఉన్న కొన్ని వస్తువులను ఉపయోగించవచ్చు. ఇది చేతుల రంగును పెంచడమే కాదు వాటికి సహజమైన మెరుపును కూడా ఇస్తుంది. కనుక ఇంట్లోనే ఏ వస్తువులతో టాన్ రిమూవల్ మాస్క్ తయారు చేసుకోవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. వేసవి కాలం చాలా సమస్యలను తెస్తుంది. ముఖ్యంగా చర్మ సంరక్షణ విషయానికి వస్తే తీవ్రమైన సూర్యకాంతి, వేడి గాలుల కారణంగా చర్మం టాన్ అవ్వడం సర్వసాధారణం. దీంతో ముఖ సంరక్షణపై ఎక్కువ శ్రద్ధ చూపించే మనం.. చేతుల విషయంలో కేరింగ్ ను విస్మరిస్తాము. అయితే చేతులకు కూడా జాగ్రత్త అవసరం. ప్రత్యక్షంగా సూర్య కిరణాలు తాకడం వలన చేతుల రంగును మారుస్తాయి. అవి పొడిగా, ముదురు రంగులో కనిపిస్తాయి. టానింగ్ తొలగించడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే కొన్నిసార్లు అవి ఖరీదైనవి, కొన్నిసార్లు రసాయనాల కారణంగా ప్రజలు వాటిని ఉపయోగించడానికి ఇష్టపడరు. అటువంటి పరిస్థితిలో సురక్షితమైన, సులభమైన పరిష్కారం వంటింటి చిట్కాలు. ఇంట్లో దొరికే పదార్థాలతో తయారుచేసిన మాస్క్‌లు టానింగ్‌ను తగ్గించడమే కాదు చర్మానికి పోషణనిచ్చి, స్కిన్ కు సహజ మెరుపును తిరిగి ఇస్తాయి. కనుక వేసవిలో టానింగ్ వల్ల ప్రభావితమైన చేతుల రంగును మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని సులభమైన, ప్రభావవంతమైన ఇంట్లో తయారుచేసే మాస్క్‌ల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. శనగపిండి, పసుపు, పెరుగు మాస్క్ వేసవిలో చేతులపై వచ్చే టానింగ్‌ను తొలగించడానికి శనగపిండి మాస్క్ ఒక అద్భుతమైన నివారణ. దీని కోసం 2 చెంచాల శనగపిండి, 1 చిటికెడు పసుపు , 1 చెంచా పెరుగు కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. దీని తర్వాత దానికి కొన్ని చుక్కల నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని చేతులకు రాసుకుని 20 నిమిషాల తర్వాత చేతులు కడుక్కోవాలి. ఈ మాస్క్ ట్యానింగ్‌ను తొలగించడమే కాదు చర్మాన్ని తేమగా కూడా ఉంచుతుంది.

## కంటి నిండా నిద్ర పట్టట్లేదా..? ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసా..?



నిద్రలేమి సమస్య ఈ రోజుల్లో చాలా మందిని వేధిస్తోంది. సరిపడా నిద్ర లేకపోతే ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావాలు పడతాయి. ఈ నిద్రలేమికి ప్రధాన కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకుని, ఒకే సమయానికి లేవడం శరీరానికి చాలా మంచిది. కానీ ఈ సమయాలను తరచూ మార్చడం వల్ల శరీరం గందరగోళానికి గురై నిద్ర పట్టకపోవచ్చు. అందుకే ఒకే సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. చాలా మంది పడుకునే ముందు ఫోన్ ను ఎక్కువగా చూస్తుంటారు. ఇది మెదడును నిద్ర మోడ్ లోకి వెళ్లనివ్వదు. మొబైల్ స్క్రీన్ నుండి వచ్చే నీలి రంగు కాంతి నిద్రకు సహాయపడే హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తుంది. కాబట్టి పడుకునే ముందు కనీసం ఒక గంట పాటు మొబైల్ కు దూరంగా ఉండటం మంచిది. రాత్రిపూట కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న డ్రింక్ లు తాగడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. కెఫిన్ మెదడును చురుకుగా ఉంచి నిద్రను దూరం చేస్తుంది. అందుకే సాయంత్రం తర్వాత ఈ డ్రింక్ లను తగ్గించుకోవడం మంచిది. రాత్రి సమయంలో ఎక్కువగా తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు తేలికపాటి భోజనం చేయడం ఉత్తమం. రోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. వ్యాయామం ఒత్తిడిని తగ్గించి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. వాకింగ్, యోగా, స్విమ్మింగ్ వంటివి మనసుకు, శరీరానికి విశ్రాంతినిస్తాయి. పగటిపూట ఎక్కువ గంటలు నిద్రపోతే రాత్రిపూట నిద్ర పట్టదు. మధ్యాహ్నం కాసేపు విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, 15 నుండి 20 నిమిషాలకు మించి నిద్రపోవద్దు. సాయంత్రం 3 గంటల తర్వాత పడుకోవడం మంచిది కాదు. ప్రస్తుత బిజీ లైఫ్‌లో పని ఒత్తిడి, వ్యక్తిగత ఒత్తిడి నిద్రను దెబ్బతీస్తున్నాయి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి మెదడుకు విశ్రాంతినిచ్చే పనులు చేయాలి. ధ్యానం, యోగా, పాటలు వినడం, పుస్తకాలు చదవడం వంటివి మనసుకు ప్రశాంతతను ఇస్తాయి. నిద్రపోయే గది చాలా చల్లగా గానీ, చాలా వేడిగా గానీ ఉండకూడదు. గాలి బాగా వచ్చేలా చూసుకోవాలి. అలాగే పడుకునే మంచం కూడా సౌకర్యవంతంగా ఉండాలి. ఇవి నిద్రకు ఆటంకం లేకుండా చేస్తాయి. మద్యం సేవించడం, పొగ త్రాగడం, జంక్ ఫుడ్ తినడం వంటి అలవాట్లు నిద్రను దెబ్బతీస్తాయి. వీటిని తగ్గించి తాజా పండ్లు, కూరగాయలు, తేలికపాటి రాత్రి భోజనం వంటి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. నిద్రలేమిని చిన్న సమస్యగా తీసిపారేయకూడదు. ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ఈ చిన్న చిన్న కారణాలను గుర్తించి వాటిని సరిచేసుకుంటే మళ్లీ చక్కటి నిద్రను పొందవచ్చు.

## మీ శరీరానికి కావాల్సిన పోషకాలు వీటిలో ఫుల్ ఉంటాయి..! తినడం అస్సలు మిస్సవ్వొద్దు..!



బాదంలో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయి. వీటిని రాత్రి నానబెట్టి ఉదయం తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల లాభాలు కలుగుతాయి. జీర్ణం, గుండె ఆరోగ్యం, మెదడు పనితీరు, బరువు నియంత్రణ, నిద్ర సమస్యలు వంటి వాటికి బాదం ఎంతో సహాయపడుతుంది. బాదం గింజలు ఆరోగ్యానికి చాలా మంచివి. అయితే వీటిని నానబెట్టి తింటే ఇంకా ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పరగడుపున తింటే శరీరానికి ఎన్నో పోషకాలు అందుతాయి. రోజూ ఇలా చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుంది. రాత్రి పడుకునే ముందు బాదం గింజలను నీటిలో నానబెట్టాలి. ఉదయం వాటిని నీటిలోంచి తీసి వాటిపై ఉన్న పొట్టును తీసేసి తినాలి. ఇలా తింటే బాదంలో ఉన్న పోషకాలు శరీరానికి సులభంగా అందుతాయి. నానబెట్టిన బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి వాటి నుంచి ఉపశమనం కలిగించి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి బాదం మంచి ఆప్షన్. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు ఆకలిని నియంత్రించి ఎక్కువగా తినకుండా ఆపుతాయి. తక్కువ కేలరీలు ఉన్నా ఎక్కువ పోషణను అందించే బాదం శరీరాన్ని ఉత్సాహంగా ఉంచుతుంది. బాదంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. ప్రతిరోజూ ఉదయాన్నే పరగడుపున బాదం తినడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. బాదంలో ఉండే విటమిన్ ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు కణాల ఎదుగుదలకు సహాయపడతాయి. విద్యార్థులు తరచుగా దీన్ని తీసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. బాదంలో ఉండే మెగ్నీషియం అనే ఖనిజం నరాలను ప్రశాంతంగా ఉంచి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. నిద్రలేమితో బాధపడే వారు దీన్ని తినడం వల్ల నిద్రలో మార్పును గమనించవచ్చు. రోజూ కొన్ని బాదం లను నానబెట్టి తినే అలవాటు చేసుకోవడం వల్ల ఎన్నో శారీరక, మానసిక ప్రయోజనాలు పొందవచ్చు.

# పి జి ఆర్ ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి.

**గ్రామస్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి.**

**పనిచేయని అధికారులపై చర్యలు తీసుకుంటాం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.**





గుత్తి, **(కదిలించే వార్త) జున్ 02:** పి జి ఆర్ ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు.గుత్తి పట్టణం, ఆర్ఎస్ రోడ్ లోని వసుధ ఫంక్షన్ హాల్ నందు సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి ఆర్జీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్



జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, రామ్మోహన్, మల్లికార్జున ,ఆనంద్, అనంతపురం, గుంతకల్ ఆర్డీవో లు కేశవనాయుడు,శ్రీనివాస్, వ్యవసాయ శాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి 490 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు నిర్దేశించిన గడువు లోపల సకాలంలో పరిష్కరించాలన్నారు.జిల్లా స్థాయి అధికారులతో పాటు మండల,గ్రామస్థాయి అధికారులు కూడా పి జి ఆర్ ఎస్ అర్జీలను చిత్తశుద్ధితో పరిష్కరించేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రతి అర్జీకి నిర్ణీత గడువు ఉంటుందని ఆ గడువులోపలే అధికారులు సదరు అర్జీలను పరిష్కరించాలన్నారు. తాను క్షేత్ర స్థాయి పర్యటనలకు వచ్చినప్పుడు పి జి ఆర్ ఎస్ అర్జీలు పరిష్కారం కాలేదని ఎవరైనా అర్జీదారుడు తన దృష్టికి తెస్తే సంబంధిత ఉద్యోగిని ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు.ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామస్థాయి అధికారులందరూ అర్జీలను అత్యంత జాగ్రత్తగా పరిష్కరించాలన్నారు.ఆర్జీలు అన్నింటికీ ఎండార్స్మెంట్లను అర్జీదారులకు పంపడం జరుగుతోందన్నారు. ప్రజల నుండి పలుమార్లు అందే అర్జీలను పరిశీలించడానికి ఒక విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు.ఆ విధానంలో ముందుగా అర్జీ దారుని ఆధార్ నెంబర్తో గతంలో వారు ఏదైనా అర్జీలను ఇవ్వడం జరిగిందా పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఇచ్చి ఉంటే ఏ ఏ సందర్భాల్లో ఇచ్చారో ఆ వివరాలన్నింటిని గులాబీ రంగు పేపర్ నందు నమోదై ప్రింట్ కావడం జరుగుతుందన్నారు. ఆ వివరాలను ఆధారంగా ఆ పిటీషన్ గతంలో ఎందుకు పరిష్కరించలేకపోయారో అధికారులు కూలంకుశంగా పరిశీలించాల్సి ఉంటుందన్నారు.పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో మరింత నాణ్యత పెరగాలన్నారు. మండల స్థాయి అధికారులు వివిధ శాఖలకు చెందిన డివిజన్, జిల్లా స్థాయి అధికారుల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తద్వారా ఇతర శాఖలకు సంబంధించిన అర్జీల ఎండార్స్మెంట్ లో సంబంధిత శాఖల అధికారి పేరుతో పాటు ఫోన్ నెంబర్ ను అర్జీదారునికి ఇచ్చేందుకు వీలుంటుందన్నారు. సమస్యల పరిష్కారంలో వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు ఇతర సిబ్బంది ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు వారికి తహసిల్దార్లు, ఎంపీడీవోలు పూర్తి సహాయ సహకారాలను అందించాలని అన్నారు. కొన్ని అర్జీలు పరిష్కరించే సమయంలో అర్జీదారుల వంశవృక్షాన్ని గురించి కూడా అధికారులు తెలుసుకొని ఉండాలన్నారు. ఈ సందర్భంగా టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను, పోస్టర్లను జిల్లా కలెక్టర్, జెసి ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.టీబి రహిత భారత్ కు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారాన్ని అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటి సీఈఓ రామసుబ్బయ్య, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ కిరణ్ కుమార్, డిటిసి వీర్రాజు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి,డి టి డబ్ల్యూ ఓ రామాంజనేయులు, ఐ సి డి ఎస్ పి డి. నాగమణి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, స్థానిక తహసిల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, మునిసిపల్ కమీషనర్ జబ్బార్ మియా గుత్తి, పామిడి, యాడికి మండలాల తహశీల్దార్లు, వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలి

**యోగాసనాలతో శారీరక రుగ్మతలు దూరం**

**జనవరిలో గుత్తి కోట ఉత్సవాలు నిర్వహించేందుకోసం రూ. 50 లక్షలు మంజూరు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**గుత్తి కోట గుర్రపు శాలలో యోగాంధ్ర- 2025లో భాగంగా నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేసిన జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు..**



అనంతపురం, **(కదిలించే వార్త) జున్ 02:** 2027 జనవరి నెలలో గుత్తి కోట ఉత్సవాలు నిర్వహించడానికి ప్రభుత్వం నుంచి రూ. 50 లక్షలు మంజూరు కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం గుత్తి పట్టణంలోని గుత్తి కోట గుర్రపు శాలలో యోగాంధ్ర- 2025లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్,



జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా పర్యాటక అధికారి జయకుమార్, జిల్లా అధికారులు, గుత్తి పట్టణ ప్రజలు, వివిధ శాఖలకు చెందిన మండల అధికారులు, గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, విద్యార్థినీ విద్యార్థులు,యోగా సాధకులు, గుత్తి కోట పరిరక్షణ సమితి సభ్యులు, తదితరులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన ప్రకారం యోగా మాసంలో భాగంగా జిల్లాలో 4 పర్యాటక ప్రదేశాలలో ఒకటైన గుత్తి కోటను యోగాంధ్ర కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. చారిత్రాత్మకమైన



గుత్తి కోటలో ఈరోజు ఉదయం 7.00 గంటల నుంచి 8:30 వరకు యోగా అభ్యాసాన్ని చేయడం జరిగిందన్నారు. ముందుగా కోట కింద





నుంచి పైకి 20 నిమిషాలు ఎక్కడం ఒక వ్యాయమమని, పైకి వచ్చాక స్ట్రెచ్చింగ్ ఎక్సర్సైజ్ చేసుకొని యోగా చేయడం జరిగిందని, దాదాపు వేల మంది జిల్లా, మండల అధికారులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు, యోగా సాధకులు అందరితో కలిసి చల్లని గాలితో చక్కటి వాతావరణంలో యోగా చేయడం చాలా ఆహ్లాదకరంగా, సంతోషంగా ఉందన్నారు. అందరూ యోగాని మన జీవితంలో భాగం చేసుకుంటూ ఆరోగ్యమైన జీవితాన్ని తీర్చిదిద్దుకుంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని, దాని ద్వారా ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందన్నారు. తద్వారా






ఆసుపత్రులలో రోగుల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు. గుత్తి కోటను అభివృద్ధి చేయాలని స్థానిక సంఘాలు, ప్రజలు అడగడం జరిగిందని, ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందని, గుత్తి ఉత్సవాలు వచ్చే ఏడాది జనవరి నెలలో నిర్వహించడానికి ప్రభుత్వం 50 లక్షలు మంజూరు చేసిందన్నారు.గుత్తి కోటను క్షుణ్ణంగా పరిశీలించి ఇంకా ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ఇక్కడున్న సంఘాలతో చర్చిస్తామని, గుత్తి కోట అభివృద్ధికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. గుత్తి కోట కు మరింత ప్రాచర్యం కల్పించే ఉద్దేశంతో ఇక్కడ యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా స్థానిక యోగా గురువు కృష్ణయ్య, గుత్తి కోట పరిరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్ లను శాలువాలతో జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు స్థానిక మహర్షి దయానంద గురుకులంకు చెందిన ఎన్ సి సి విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖకు చెందిన యోగా గురువులు గురు రాజారావు, కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి 226 అర్జీలు స్వీకరించాం

**లక్ష్యాలకు అనుగుణంగా అధికారుల పని చేయాలి**

**జూన్ 5వ తేదీన పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లాలో 4 లక్షల మొక్కలు నాటాలి**

**ఈనెల నాలుగో తేదీన కదిరినందు గొప్ప యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి,**(కదిలించే వార్త) జున్ 02:** ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని %ూ+=ూ% అమలలో భాగంగా %ూ+=ూ% సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 226 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డిఓ సువర్ణ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల




అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విరివిగా మొక్కలు నాటాలి సుమారు నాలుగు లక్షల మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు, బుక్కపట్నం మండలం ప్రధాన కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నందు బస్సులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వివిధ సంక్షేమ పథకాల అమలలో 100 శాతం ప్రజలు సంతృప్తిగా ఉండే విధంగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతలు 226. 1. అమలాపురం మండలం, హదూకురు నివసించు కిష్టప్ప అనే నేను సర్వే నెంబర్ 289-2,3.26 సెంట్లు భూమి కలదు నా భూమికి 1 %దీ% ఇప్పించవలనని వినతుల అందజేశారు.2. బుక్కపట్నం మండలం బుచ్చయ్య గారి పల్లి నందు పి రమేష్ అనే నేను ఇంటి నెంబర్ 2%ఖ%.1206 గల ఇంటిలో కొంత భూమి 342 కొరకు భూ సేకరణ జరిగింది. కానీ నాకు ఇంతవరకు నష్టపరిహారం అందజేయవలసినదిగా వినతుల అందజేశారు. 2. రొల్ల మండలం, దొమ్మరహట్టి గ్రామానికి చెందిన జయమ్మ. నాకు కొంత భూమి ఉన్నది బోర్లకు విద్యుత్ సరఫరా కోసం దరఖాస్తులు సమర్పించాను, ఎస్పీడీసీఎల్ వారికి పైకం డిడి రూపంలో చెల్లించాను. ట్రాన్స్ ఫార్మర్లు, స్తంభాలు, ఇతర మెటీరియర్లు ఇప్పించి, ఆ బోర్ల నుండి వ్యవసాయం చేసుకోవడానికి సహాయం చేయవలసిందిగా వినతుల అందజేశారు. . తనకల్లు మండలం, మల్లు రెడ్డిపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 861-1, విస్తీర్ణం 4.91 సాగు చేయుచున్నాను. నేను బెంగళూరుకి వలస పోయాను ఈ శ్రీరాములనే వ్యక్తి అతని పేరు మీద మాభూమి డిపట్ట చేయించుకుని ఉన్నాడు. సమగ్రంగా మా భూమిని సర్వే చేపించి నా పేరున డి పట్టా ఇవ్వవలసిందిగా కే బైరెడ్డి వినతులు అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు , పశుసంవర్ధక శాఖ జెడి సుభదాస్, సెరికల్చర్ పద్మావతిూ సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివ రంగ ప్రసాద్, డీఎఫ్ఓ చక్రపాణి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, సమత, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, జోనల్ మేనేజర్ శ్రీమతి సోనీ సహాని,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్ట్ శాఖాధికారి రామకృష్ణ, క్రీడల శాఖ అధికారి ఉదయ భాస్కర్, వివిధ శాఖల అధికారులు తదితరులు0 పాల్గొన్నారు.

# ఆడితే వెరీగుడ్.. ఆడకపోతే బ్యాడ్‌లక్!



అందం, మానసిక పరిపూర్ణత అలంకారాలుగా చేసుకున్న నటి రష్మిక మందన్నా. బాలీవుడ్‌లో ఆమె నటించిన, యానిమల్, చావా చిత్రాలు భారీ విజయాలను నమోదు చేయగా, సల్మాన్‌ఖాన్‌తో ఆమె నటించిన 'సికిందర్' సినిమా మాత్రం చేదు అనుభవాన్నే మిగిల్చింది. ఈ విషయంపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె స్పందించింది. 'జీవితంలో ఏదీ శాశ్వతం కాదు. ఈ రోజు ఉన్నట్టు రేపు ఉండదు. అదే జీవితం. మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా కుటుంబ సభ్యుల నుంచి, స్నేహితుల నుంచి మద్దతు లభిస్తున్నదీ అంటే.. ఇక మనకు మించిన అదృష్టవంతులు వేరొకరు లేరని అర్థం. నేను చేసే ఏ సినిమా విషయంలోనూ ఎక్స్‌పెక్టేషన్స్ పెట్టుకోను. అది బాగా ఆడితే వెరీగుడ్. ఆడపోతే బ్యాడ్‌లక్..అంతే.' అని చెప్పుకొచ్చింది రష్మిక. ఇంకా చెబుతూ 'జీవితంలో కఠినమైన పాఠాలుండవ్. అన్నీ విలువైన పాఠాలే ఉంటాయి. మనం వాటిని తీసుకునే విధానంలోనే తేడా ఉంటుంది. ఈ సందర్భంగా అందరికీ నేనిచ్చే సలహా ఒక్కటే. ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ ఆనందంపై దృష్టి పెట్టండి. అప్పుడు మీ కుటుంబాలు కూడా బావుంటాయి.' అని పేర్కొన్నది రష్మిక మందన్నా.


# 'ఓదెల-2' మూవీ రివ్యూ



నటీనటులు
తమన్నా భాటియా-వశిష్ఠ-హెబ్బా పటేల్-మురళీ శర్మ-శ్రీకాంత్
అయ్యంగార్- శరత్ లోహితశ్వ తదితరులు సంగీతం:
అజనీష్ లోక్ నాథ్ ఛాయాగ్రహణం
సౌందర్ రాజన్ నిర్మాత

డి.మధు దర్శకత్వం: అశోక్ తేజ కథ-మాటలు-స్క్రీన్ ప్లే-దర్శకత్వ పర్యవేక్షణ: సంపత్ నంది కరోనా కాలంలో ఓటీటీలో రిలీజైన సినిమా.. ఓదెల రైల్వే స్టేషన్. ఇప్పుడా చిత్రానికి సీక్వెల్ తీసి పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేసింది సంపత్ నంది అండ్ టీం. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ చిత్రానికి స్క్రిప్టు అందించడంతో పాటు దర్శకత్వ పర్యవేక్షణ కూడా చేశాడు సంపత్. తమన్నా-వశిష్ఠ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: ఓదెల అనే ఊర్లో పెళ్లికూతుళ్లను అనుభవించి ప్రాణాలు తీయడం అలవాటుగా మార్చుకున్న తిరుపతి (వశిష్ఠ)ను అతడి భార్య అయిన రాధ (హెబ్బా పటేల్) చంపేస్తుంది. తిరుపతి చేసిన ఘోరాలన్నీ తెలుసుకున్న ఊరి జనాలు.. అతడి పాడె మోయడానికి కూడా ముందుకు రారు. అంతేకాక మరణానంతరం అతడి ఆత్మకు శాంతి చేకూరకుండా సమాధి శిక్ష విధిస్తారు. దీంతో ఆత్మగా మారిన తిరుపతి ఓదెల మీద పగబడతాడు. ఈ క్రమంలోనే కొత్తగా పెళ్లయిన రెండు జంటల ప్రాణాలు తీస్తాడు తిరుపతి. ఈ ఘటనలతో ఊరిలో కల్లోలం మొదలవుతుంది. ఈ ఘోరాలను ఎలా ఆపాలో తెలియక అల్లాడిపోతున్న సమయంలో చిన్న వయసులోనే ఆ ఊరి నుంచి వెళ్లిపోయి నాగ సాధువుగా మారిన భైరవి (తమన్నా) గురించి తెలుస్తుంది. ఊరి వాళ్ల కష్టాలను తెలుసుకుని ఓదెలకు వచ్చిన భైరవికి ఎదురైన అనుభవాలేంటి? ఆమె తిరుపతి ఆత్మను ఆపగలిగిందా? ఓదెలకు ప్రశాంతత చేకూరిందా? ఈ ప్రశ్నలకు తెర మీదే సమాధానం తెలుసుకోవాలి. కథనం-విశ్లేషణ: విలన్ ప్రేతాత్మగా మారి.. తన ఆత్మకు శాంతి లేకుండా చేసిన ఊరి మీద పగ తీర్చుకోవాలనుకుంటాడు. అందులో భాగంగా ముందుగా ఒక శోభనం గదిలోకి అడుగు పెడతాడు. పెళ్లికూతురు జుట్టు పట్టుకుని లాగితే చర్మం మొత్తం ఊడి వచ్చి తలంతా రక్తసిక్తమవుతుంది. విలన్ నెక్స్ట్ టార్గెట్.. మళ్లీ శోభనం జంటే. ఈసారి సెటప్ మొక్కజొన్న తోటలో. అక్కడ పెళ్లికూతురి నోట్లోకి మొక్కజొన్న కండెను కొట్టి చంపుతాడు. నోట్లో మొక్కజొన్న కండెతో కాలిన శవాన్ని ఒకటికి నాలుగుసార్లు చూపించి మరీ సన్నివేశాన్ని ముగిస్తారు. ఇంకో సీన్లో ఓ చిన్న పాప.. కత్తి తీసుకుని కథానాయిక తల నరికి చేత్తో పట్టుకుని తీసుకెళ్తుంది. ఇక పతాక సన్నివేశాల్లో తమన్నాను విలన్ హింసించే సన్నివేశాన్నయితే మాటల్లో వర్ణించడం కష్టం. విలన్ పాత్ర మీద ప్రేక్షకుల్లో కసి పెంచడానికి ఇలాంటి సీన్లు పెట్టి ఉండొచ్చేమో కానీ.. లేడీ క్యారెక్టర్ల మీద ఇంత తీవ్ర స్థాయి హింసను చూసి తట్టుకోవడం మాత్రం అందరి వల్లా కాదు. ప్రస్తుత 'పాన్ ఇండియా' ట్రెండుకు తగ్గట్లు ఓవైపు దేవుడు.. దైవదూత పాత్రలను.. దేవుడి తత్వాన్ని గొప్పగా చూపించడానికి చేసిన ప్రయత్నిస్తూ.. ఇంకోవైపు ఇలాంటి ఇబ్బందికర సన్నివేశాలు పెట్టడంలో ఆంతర్యమేంటో అర్థం కాదు. రెంటికీ పొంతన కుదరక 'ఓదెల-2' మిశ్రమానుభూతిని కలిగిస్తుంది. దైవ భక్తి వెర్సస్ దుష్ట శక్తి.. ఇది సక్సెస్ ఫుల్ సినిమా ఫార్ములాల్లో ఒకటి. తెలుగు సినిమా ఆరంభం నుంచి ఈ నేపథ్యంలో వందల సినిమాలు వచ్చి ఉంటాయి. ఈ మధ్య పాన్ ఇండియా స్థాయిలోనూ ఈ తరహా చిత్రాల ఊపు పెరిగిన నేపథ్యంలో సంపత్ నంది అండ్ టీం కూడా అదే బాట పట్టింది. ఐతే 'ఓదెల-2'ను చూస్తుంటే.. కథ పరంగా చాలా సినిమాలను అనుకరిస్తున్నట్లు కనిపిస్తుందే తప్ప.. ఏదీ ఆర్గానిగ్గా.. కొత్తగా కనిపించదు. 'అరుంధతి'కి దీనికి సంబంధం లేదని మేకర్స్ చెప్పుకున్నారు కానీ.. ముఖ్య పాత్రలన్నింటిలో ఆ సినిమాతో పోలికలు కనిపిస్తాయి. వశిష్ఠ చేసిన తిరుపతి పాత్ర పశుపతి పాత్రకు రెప్లికాలా కనిపిస్తే.. తమన్నా క్యారెక్టర్ కొంతమేర అరుంధతిని గుర్తుకు తెస్తుంది. మురళీ శర్మ చేసిన పీరు సాయిబు క్యారెక్టర్.. డిట్టో షాయాజీ షిండే పాత్రలా అనిపిస్తుంది. ఇక ప్రేతాత్మగా మారిన విలన్ ఊరి మీద పగబట్టి ఒక్కొక్కరిని చంపుకుంటూ పోవడం.. ఎన్ని సినిమాల్లో చూశామో లెక్క లేదు. చిన్న సినిమా అయినా విజువల్స్ లో.. గ్రాఫిక్స్ లో భారీతనం చూపించడానికి ప్రయత్నించారు కానీ.. కొన్ని చోట్ల అవి శ్రుతి మించి.. కృత్రిమంగా తయారై ఈ కథలో సింక్ కాలేదనిపిస్తుంది. 'ఓదెల-2'లో కొన్ని ఆకర్షణలు.. ఆసక్తికర సన్నివేశాలు లేకపోలేదు. విలన్ పాత్రను బాగా డిజైన్ చేశారు. ఆరంభ సన్నివేశాలను బాగా తీర్చిదిద్దారు. చనిపోయిన విలన్ ఆత్మకు శాంతి చేకూరకుండా శిక్ష వేయడం.. అతను ఊరి మీద పగబట్టడం.. ఈ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు క్యూరియస్ గా అనిపిస్తాయి. ఆరంభంలో కథకు బలమైన పునాది పడేలా చేస్తాయి ఈ సన్నివేశాలు. విలన్ ప్రేతాత్మగా మారి ఊరి మీద పగ తీర్చుకోవడం మొదలు పెట్టే వరకు అంతా బాగానే అనిపిస్తుంది. కానీ తర్వాత మాత్రం సన్నివేశాలు రిపీటెడ్ గా అనిపిస్తాయి. కొత్తదనం ఏమీ లేకుండా.. మరీ పచ్చిగా.. తీవ్ర హింసాత్మకంగా సాగే సన్నివేశాలతో విరామ సమయానికి 'ఓదెల-2' మిక్స్డ్ ఫీలింగే ఇస్తుంది. తమన్నా పాత్ర పాత్ర ప్రవేశంతో మళ్లీ కథనం కొంత ఊపందుకున్నట్లు కనిపించినా.. తర్వాత మళ్లీ మామూలే. నాగసాధువు అయిన హీరోయిన్.. ప్రేతాత్మ అయిన విలన్ ఒకరికొకరు సవాళ్లు విసురుకున్న సన్నివేశంలో సంభాషణలు మరీ సుదీర్ఘంగా.. పేలవంగా సాగి ఆసక్తిని చంపేస్తాయి. హీరోయిన్-విలన్ మధ్య రసవత్తర పోరును ఆశిస్తే.. ఇలా నేనది చేస్తా.. నేనిది చేస్తా అంటూ నాన్ స్టాప్ డైలాగులు చెబుతూ సవాళ్లు విసురుకోవడం ఏంటో అర్థం కాదు. ఐతే చివరి 20 నిమిషాల్లో మాత్రం 'ఓదెల-2' తిరిగి ట్రాక్ ఎక్కింది. శివుడితో ముడిపడ్డ పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. విజువల్ ఎఫెక్ట్స్ మాయాజాలం కూడా బాగానే పని చేసింది. ట్రెండుకు తగ్గ 'డివైన్' క్లైమాక్స్ తో 'ఓదెల-2' మార్కులు కొట్టేస్తుంది. కొన్ని ఎపిసోడ్ల వరకు హై ఇచ్చినా.. ఓవరాల్ గా 'ఓదెల-2' ఓ మోస్తరుగా అనిపిస్తుందంతే. నటీనటులు: 'ఓదెల-2'లో బెస్ట్ పెర్ఫార్మన్ నిస్సందేహంగా.. విలన్ పాత్ర చేసిన వశిష్ఠనే. ఊరి జనాలను వణికించే పాత్రలో ప్రేక్షకులకు భయం గొలిపేలా నటించడంలో అతను విజయవంతం అయ్యాడు. తనకు వాయిస్ పెద్ద అసెట్. దాంతోనే చాలా వరకు భయపెట్టాడు. తన అవతారం.. నటన కూడా ప్లస్ అయ్యాయి. నాగసాధువు పాత్రలో తమన్నా బాగానే చేసింది. పాత్రకు తగ్గట్లు తన లుక్ బాగుంది. కొన్ని సన్నివేశాల్లో బ్లాంక్ ఫేస్ పెట్టడం ఇబ్బందికరంగా అనిపించినా.. కొన్ని సీన్లలో తమన్నా తన ప్రతిభను చాటుకుంది. హెబ్బా పటేల్ గురించి చెప్పడానికేమీ లేదు. కీలకమైన సన్నివేశాల్లో తన నటన తేలిపోయింది. డబ్బింగ్ ఆర్టిస్టుతో చెప్పించిన డైలాగులు వింటుంటే ఏడుస్తున్నట్లు అనిపిస్తే.. ఆమె హావభావాలు నవ్వుతున్నట్లు ఉండడం చిత్రం. మురళీ శర్మ పాత్ర అనుకున్న స్థాయిలో లేదు. ఆయన నటన కూడా మొక్కుబడిగా సాగింది. శ్రీకాంత్ అయ్యంగార్ తక్కువ సన్నివేశాల్లోనే తన ప్రత్యేకతను చాటాడు. మిగతా నటీనటులంతా మామూలే. సాంకేతిక వర్గం: టెక్నికల్ గా 'ఓదెల-2' ఓకే అనిపిస్తుంది. అజనీష్ లోక్ నాథ్ పాటలన్నీ స్పీడ్ బ్రేకర్లే కానీ.. నేపథ్య సంగీతం మాత్రం సినిమాలో ఇంటెన్సిటీని పెంచడంలో ముఖ్య పాత్ర పోషించింది. విలన్ సంబంధిత సన్నివేశాల్లో ఆర్ఆర్ మోత మోగిపోయింది. 'మంగళవారం' సినిమాను గుర్తుకు చేసేలా సాగిందీ అజనీష్ లోక్ నాథ్ స్కోర్. సౌందర్ రాజన్ ఛాయాగ్రహణం బాగుంది. విజువల్స్ లో మంచి క్వాలిటీ చూపించాడు. ఈ సినిమా స్థాయికి విజువల్ ఎఫెక్ట్స్ లోనూ బాగానే భారీతనం చూపించారు. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి ఎక్కువగానే ఉన్నాయి. ఈ సినిమాకు స్క్రిప్టు రాయడంతో పాటు దర్శకత్వ పర్యవేక్షణ కూడా చేసిన సంపత్ నంది కొన్ని చోట్ల తన మార్కు చూపించాడు.

**చివరగా: ఓదెల-2..**
**కొన్ని మెరుపులున్నాయ్ కానీ**
**రేటింగ్ - 2.5/5**



# సినిమాకు వెరైటీ టైటిల్?

వెరైటీ టైటిల్స్ రవితేజకు కొత్తేంకాదు. ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం, ఇడియట్, అమ్మానాన్న ఓ తమిళమ్మాయి, నేనింతే, ఔను వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు.. ఇలా చెప్పుకుంటూ పోతే వెరైటీ టైటిల్స్ చాలానే తగుల్తాయి. త్వరలో మరో విభిన్నమైన టైటిల్‌తో మాస్‌మహారాజా రాబోతున్నారని ఫిల్మ్‌నగర్ వర్గాల టాక్. ప్రస్తుతం రచయిత భాను భోగవరపు దర్శకత్వంలో ఆయన 'మాస్ జాతర' సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది.జూలైలో సినిమాను విడుదల చేసేందుకు నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్యలు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలావుంటే ఈ సినిమా తర్వాత కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ ఓ సినిమా చేయనున్నారు. ఈ సినిమాకు 'అనార్కలి' అనే ఇంట్రస్టింగ్ టైటిల్‌ని ఖరారు చేశారట. ఈ పేరు వినగానే సినిమాపై ఆడియన్స్‌కి

# 'భైరవం' మూవీ రివ్యూ నటీనటులు



బెల్లంకొండ శ్రీనివాస్-నారా రోహిత్-మంచు మనోజ్-అదితి శంకర్- ఆనంది-దివ్య పిళ్లై-సంపత్ రాజ్-శరత్ లోహితశ్వ-వెన్నెల కిషోర్-రాజా రవీంద్ర

అజయ్ తదితరులు సంగీతం:

శ్రీ చరణ్ పాకాల ఛాయాగ్రహణం:

హరి కె. వేదాంతం మాటలు:

సత్యర్షి-తూమ్ వెంకట్ నిర్మాత:

కేకే రాధామోహన్ స్క్రీన్ ప్లే-దర్శకత్వం:

విజయ్ కనకమేడల బెల్లంకొండ శ్రీనివాస్..నారా రోహిత్..మంచు మనోజ్.. .. ఈ ఈ ముగ్గురు యువ కథానాయకుల ఆసక్తికర కలయికలో తెరకెక్కిన చిత్రం.. భైరవం. కెరీర్లో గ్యాప్ వచ్చింది.. పైగా సరైన సక్సెస్ అందుకునీ చాలా కాలమైంది. ఈ స్థితిలో ఈ ముగ్గురూ కలిసి చేసిన 'భైరవం' ఆసక్తికర ప్రోమోలతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. 'నాంది' ఫేమ్ విజయ్ కనకమేడల రూపొందించిన ఈ చిత్రం ఈ రోజే థియేటర్లలోకి దిగింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: తూర్పు గోదావరి జిల్లాలో దేవీపురం అనే ఊర్లో వారాహి అమ్మవారి గుడికి సుదీర్ఘ చరిత్ర ఉంటుంది. ఎన్నో ఏళ్లుగా ఆ గుడి ధర్మకర్తగా ఉన్న పెద్దావిడ మనవడు గజపతి వర్మ (మంచు మనోజ్). అతడి అనుచరుడైన శీను ఒక అనాథ. గజపతి అంటే శీనుకు ప్రాణం. తనకోసం ఏమైనా చేస్తాడు. గజపతి, వరద (నారా రోహిత్) ప్రాణ స్నేహితులు. ఈ ముగ్గురు కలిసి మెలిసి సాగుతూ ఊరికి ఏ కష్టం రాకుండా చూసుకుంటూ ఉంటారు. ఐతే దేవాదాయ మంత్రి (శరత్ లోహితశ్వ) కన్ను ఆ గుడికి సంబంధించిన వెయ్యి కోట్ల విలువైన భూమి మీద పడుతుంది. ఒక సమస్యలో చిక్కుకున్న గజపతికి సాయం చేసే క్రమంలో అతడి ద్వారానే గుడి భూమిని సొంతం చేసుకోవాలని ప్లాన్ చేస్తాడు మంత్రి. దీని వల్ల గజపతి - వరద మధ్య గొడవ మొదలవుతుంది. ఆ గొడవ ఎక్కడిదాకా వెళ్లింది... ఇందులో శీను పాత్ర ఏంటి.. చివరికి ఈ ముగ్గురి జీవితాలు ఎలాంటి మలుపు తిరిగాయి అన్నది మిగతా కథ. కథనం-విశ్లేషణ: ఓటీటీల పుణ్యమా అని అన్ని భాషల సినిమాలనూ అందరూ చూసేస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం రీమేక్స్ అన్నవి కత్తి మీద సాములా తయారయ్యాయి. ఒక సినిమా రీమేక్ అని తెలియగానే.. దాని విశేషాలన్నీ బయటికొచ్చేస్తున్నాయి. జనం ఒరిజినల్ చూసేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో చర్చలు పెట్టేస్తున్నారు. దీంతో కథ పరంగా ఎగ్జైట్మెంట్ ఉండట్లేదు. ఫలితాలు తేడా కొట్టేస్తున్నాయి. అయినా రీమేక్స్ ఏమీ ఆగిపోవట్లేదు. ఐతే మాతృకను ఉన్నదున్నట్లు తీయకుండా.. మార్పులు చేర్పులతో కొత్త లుక్ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు ఫిలిం మేకర్స్. 'గబ్బర్ సింగ్'తో హరీష్ శంకర్ మొదలుపెట్టిన ఈ ట్రెండుని వేరే దర్శకులూ అందిపుచ్చుకుంటున్నారు. 'నాంది'తో తెలుగు ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన విజయ్ కనకమేడల కూడా 'గరుడన్' రీమేక్ 'భైరవం'తో అదే చేశాడు. మూల కథను అలాగే ఉంచి.. ట్రీట్మెంట్ అంతా మార్చేశాడు విజయ్. ఇమేజ్ ఉన్న హీరోలు తోడవడంతో వారికి తగ్గట్లు ఆయా పాత్రలకు హీరోయిజం జోడించడంతో పాటు యాక్షన్ ప్రధానంగా కథను నడిపించి దీన్నొక మాస్ మూవీలా మార్చాడు. మాతృకతో పోలిస్తే కథలో పట్టు కొంచెం తగ్గినట్లు అనిపించినా.. మాస్ ప్రేక్షకులకు నచ్చే అంశాలుండడంతో ఈ సినిమా ఆ వర్గం ప్రేక్షకులను బాగానే ఎంగేజ్ చేస్తుంది. తమిళంలో కమెడియన్ సూరి నటించిన సీరియస్ మూవీ.. గరుడన్. తన ఇమేజ్ కు తగ్గట్లే తన పాత్ర హీరోలా కాకుండా ఒక సహాయ పాత్రలా కనిపిస్తుంది. అతనే కాక మిగతా ముఖ్య పాత్రల్లో కూడా ఇమేజ్ లేని నటులే చేయడంతో ఫోకస్ అంతా కథ మీదే నడిచింది. ఐతే తెలుగులోకి వచ్చేసరికి శ్రీనివాస్ లాంటి మాస్ ఇమేజ్ ఉన్న నటుడు హీరో పాత్ర చేయడం.. మంచు మనోజ్,నారా రోహిత్ లు మరొక సమ ప్రాధాన్యత ఉన్న కీలక పాత్రలలో నటించడంతో వారి ఇమేజ్ లకు తగ్గట్లు.. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లు ఈ సినిమాకు 'మాస్' టచ్ ఇచ్చాడు దర్శకుడు. ముగ్గురు హీరోలు ఉండటం తో ఈ కథకు భారీతనం తోడైంది. యాక్షన్ బ్లాక్స్ ఒక లెవెల్లో తీశారు. ప్రస్తుతం 'డివైన్' ఎలిమెంట్స్ తీసుకుని వాటికి భారీతనం జోడించడం ట్రెండు. 'భైరవం'లో కూడా అదే చేశారు. 'కాంతార'ను గుర్తు చేసేలా హీరో పాత్రకు ఒక ప్రత్యేక లక్షణాన్ని జోడించి.. రెండు కీలకమైన ఎపిసోడ్లలో అతడితో తాండవం చేయించడం మాస్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. డబ్బు మీద ఆశ ఎలాంటి బంధాన్నయినా దెబ్బ తీస్తుందనే కాన్సెప్ట్ తో తెరకెక్కిన కథ ఇది. ఆ పాయింటుని ముఖ్య పాత్రల ద్వారా బలంగానే చెప్పారు. 'గరుడన్'కు ఇచ్చిన మాస్ టచ్ బాగున్నా.. భారీతనం ఆకట్టుకున్నా.. మాతృకతో పోలిస్తే కథ పలుచనైపోవడం కొంత ప్రతికూలంగా మారింది. సినిమా అంతా అయ్యేసరికి యాక్షన్ ఘట్టాలు గుర్తుంటాయి.. కథ-పాత్రలు అంత బలమైన ముద్ర వేయవు. ఇందులో అసలు హీరోకు హీరోయిన్.. ఆమెతో లవ్ ట్రాక్ పెట్టాల్సిన అవసరమే కనిపించదు. కానీ బలవంతంగా ఒక ట్రాక్ ఇరికించడమే కాక.. శ్రీనివాస్ పక్కన అస్సలు సూట్ కాని అదితి శంకర్ ను పెట్టి.. సినిమాలో అస్సలు సింక్ కాని మాస్ పాటలకు ఇద్దరితో స్టెప్పులేయించారు. వెన్నెల కిషోర్ తో చేయించిన ప్రాస కామెడీ ఓకే అనిపిస్తుంది. వీటిని పక్కన పెడితే.. శ్రీనివాస్-నారా రోహిత్-మనోజ్ చేసిన మూడు ముఖ్య పాత్రలు.. వాటిలో ఆయా నటుల పెర్ఫామెన్స్ సినిమాను డ్రైవ్ చేశాయి. 'గరుడన్'లో సన్నివేశాలు సహజంగా సాగితే.. 'భైరవం'లో కొంచెం డ్రమటిగ్గా అనిపిస్తాయి. మన ప్రేక్షకుల అభిరుచి.. ముఖ్య పాత్రధారుల ఇమేజ్ ను దృష్టిలో ఉంచుకుని ప్రతిదీ భారీగా ఉండాలని చేసిన ప్రయత్నం వల్లే ఈ మార్పు కనిపిస్తుంది. తొలి గంటలో 'భైరవం' మామూలుగానే అనిపించినా.. ప్రి ఇంటర్వెల్ ఎపిసోడ్ నుంచి కథ మలుపు తిరుగుతుంది. మనోజ్ పాత్రలో కొత్త కోణం బయటికి రావడంతో కథ కూడా మలుపు తిరుగుతుంది. అక్కడి నుంచి దర్శకుడు రేసీ స్క్రీన్ ప్లేతో సినిమాను నడిపించాడు. ఇంటర్వెల్ ఎపిసోడ్ ఒక్కసారిగా ప్రేక్షకులను ఉలికిపాటుకు గురి చేస్తుంది. శ్రీనివాస్ పాత్రకు పూనకం వచ్చే సన్నివేశంతో మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తుంది. ద్వితీయార్ధంలో కథ మరింత రక్తి కడుతుంది. మలుపులు ఆకట్టుకుంటాయి. చివరి అరగంటలో ఎమోషన్ బాగా పండింది. పతాక సన్నివేశాలను భారీగా తీర్చిదిద్దారు. ఇంటర్వెల్ ఎపిసోడ్లో ఉండే ఎమోషన్నే క్లైమాక్సులో కూడా వర్కవుట్ చేశాడు దర్శకుడు. కథనం కొంచెం ఎగుడు దిగుడుగా సాగినా.. 'భైరవం'.. మాస్ ప్రేక్షకులను బాగానే ఎంగేజ్ చేస్తుంది. నటీనటులు: బెల్లంకొండ శ్రీనివాస్.. నారా రోహిత్..మంచు మనోజ్.. .. ఈ ముగ్గురికీ 'భైరవం'లో సమాన ప్రాధాన్యం ఉన్న పాత్రలే దక్కాయి. శ్రీనివాస్ క్యారెక్టర్, తన నటన మాస్ కు నచ్చేలా సాగాయి. తన బలమైన మాస్-యాక్షన్ సీన్లలో శ్రీనివాస్ ఇంపాక్ట్ చూపించాడు. ఇంటర్వెల్ ఎపిసోడ్లో పూనకంతో ఊగిపోయే సీన్లో.. అలాగే పతాక సన్నివేశాలో శ్రీనివాస్ బాగా చేశాడు. ఈ ఎపిసోడ్లలో పెర్ఫామెన్స్ స్టాండౌట్ గా నిలిచింది. నారా రోహిత్ తన మార్కు సటిల్ యాక్టింగ్ తో ఆకట్టుకున్నాడు. మిడిలేజ్డ్ క్యారెక్టర్ కు తగ్గ ఆహార్యంతో అతను కనిపించాడు. కెరీర్లో చాలా గ్యాప్ వచ్చినా రోహిత్ కాన్ఫిడెన్స్ ఏమి తగ్గలేదు. ఇలాంటి పెర్ఫామర్ ఎందుకు సినిమాలకు దూరంగా ఉన్నాడనిపిస్తుంది. నిజాయితీ పెద్దరికం ఉన్న పాత్రా తో రోహిత్ చాల పాజిటివ్ గా కనిపించారు . ఇక డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో మంచు మనోజ్ కూడా అదరగొట్టాడు. బేస్ వాయిస్ తో అతను చెప్పిన డైలాగ్స్ బాగానే పేలాయి. కొన్ని చోట్ల క్యారెక్టర్.. యాక్టింగ్ మరీ లౌడ్ అనిపించినా.. ఈ సినిమా పరిధిలో ఓకే. బెల్లంకొండకు జోడిగా నటించిన డైరెక్టర్ శంకర్ కూతురు అదితి తన పక్కనే కాక సినిమాలో ఏమాత్రం కుదరలేదు. తన స్క్రీన్ ప్రెజెన్స్, మేకప్ తేడా కొట్టాయి. తన ట్రాక్ కూడా మిస్ ఫైర్ అయింది. దివ్య పిళ్ళై.. ఆనంది తమ పాత్రల్లో బాగానే ఒదిగిపోయారు. జయసుధ.. సంపత్ రాజ్.. సహాయ పాత్రల్లో ఓకే అనిపించారు. విలన్ పాత్రల్లో శరత్ లోహితశ్వ.. అజయ్ బాగానే చేశారు. సాంకేతిక వర్గం: 'భైరవం'లో సాంకేతిక విభాగాల పనితీరు ఓకే. శ్రీ చరణ్ పాకాల పాటలు సాధారణంగానే అనిపించినా.. నేపథ్య సంగీతంతో అదరగొట్టాడు. యాక్షన్, ఎమోషనల్ ఎపిసోడ్లలో మంచి ఊపుతో సాగింది ఆర్ఆర్. హరి వేదాంతం ఛాయాగ్రహణం ఆకట్టుకుంటుంది. విజువల్ గా సినిమా బాగుంది. నిర్మాణ విలువలకు ఢోకా లేదు.



బాగా ఖర్చు పెట్టారు. తెరపై భారీతనం కనిపిస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్.. క్లైమాక్స్ ఎపిసోడ్లను భారీగా తీశారు. దర్శకుడు విజయ్ కనకమేడల.. తమిళంలో కథా ప్రాధాన్యంతో నడిచే 'గరుడన్'కు తెలుగులో మాస్-యాక్షన్ టచ్ ఇవ్వడానికి ప్రయత్నించాడు. ప్రస్తుత ట్రెండుకు తగ్గట్లు కొన్ని అంశాలను ఈ కథకు బాగానే అడాప్ట్ చేశాడు. యాక్షన్ ఎపిసోడ్లను బాగా తీసిన విజయ్.. కథనం మీద ఇంకొంచెం శ్రద్ధ పెట్టాల్సింది.

**చివరగా: భైరవం..**
**మాస్ కు కిక్కు రేటింగ్ - 2.5/5**

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710